రాయల్ జర్నలిజం ROYAL JOURNALISM

విలేఖరులు కావలెను

రాష్ట్ర వ్యాప్తముగా అన్ని జిల్లా లకు బ్యూరోలు, స్టాఫ్ రిపోర్టర్ లు, నియోజకవర్గ స్థాయి ఇంచార్జ్ లు, మండలముల వారిగా రిపోర్టర్ లు కావలెను.

(అనుభవము కలవారికి ప్రాదాన్యత కలదు)

పూర్తి వివరములకు : 6281086394 సంప్రదించగలరు

ఎడిటర్ చల్లా శ్రీకాంత్



# రాయల్ జర్నలిజం

ద్విభాషా దినపత్రిక

ROYAL JOURNALISM

RNI : APBIL/2023/86665

గుంటూరు | సంపుటి : 01 | సంచిక : 184 | చీఫ్-ఎడిటర్ : చల్లా శ్రీనివాసరావు | ఆదివారం 28 జూలై 2024 | పేజీలు : 8 | వెల :రూ 2-00

GUNTUR | VOL-01 | ISSUE - 184 | CHIEF EDITOR : CHALLA SRINIVASA RAO | 28 SUNDAY JUNE 2024 | PAGES : 8 | Rs :2-00


## ఆగస్ట్ పెన్షన్లపై చంద్రబాబు కీలక నిర్ణయం



అమరావతి :ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని లబ్ధిదారులందరికీ సకాలంలో ఆగస్టు పింఛన్ అందేలాగా ఏపీ ప్రభుత్వం ఏర్పాట్లు చేసింది. పింఛన్ పంపిణీలో ఎటువంటి అవకతవకలకు చోటు లేకుండా పక్కాగా జరగాలని నిర్ణయించిన ఏపీ సర్కార్ ఆగస్టు నెల ఒకటవ తేదీ ఉదయం 6గంటలకు పింఛన్ పంపిణీ ప్రక్రియను ప్రారంభించేలా ఆదేశాలు జారీ చేసింది. ఈ క్రమంలో రాష్ట్రంలో పింఛన్ పంపిణీ ప్రక్రియకోసం సిబ్బందిని కేటాయించి లబ్ధిదారులకు పింఛన్ అందించే కసరత్తును ప్రభుత్వ యంత్రాంగం చేస్తోంది.

**పింఛన్ ల పంపిణీపై చంద్రబాబు సర్కార్ నిర్ణయం:** ఏపీలో ప్రతిపక్ష పార్టీకి పింఛన్ల పంపిణీ విషయంలో ఎటువంటి విమర్శలకు తావివ్వకుండా తగిన జాగ్రత్తలతో పింఛన్ పంపిణీ చేయాలని చంద్రబాబు సర్కార్ నిర్ణయించింది. కచ్చితంగా ఒకటవ తేదీ తెల్లవారుజామున ఆరు గంటల నుంచి ఈ ప్రక్రియను ప్రారంభించాలని ఒకటవ తేదీన పెన్షన్లు పంపిణీ మిస్ అయిన లబ్ధిదారులకు రెండవ తేదీ ఉదయాన్నే పింఛన్ అందేలా చూడాలని సూచనలు చేసింది.

**ఆగస్ట్ 1న ఆరు గంటలకే పింఛన్ పంపిణీ షురూ:** అంతేకాదు పింఛన్ పంపిణీలో నిబంధనలు ఉల్లంఘించిన అధికారులపైన కఠినచర్యలు తప్పకుండా ఉంటాయని ఇప్పటికే ఉన్నతాధికారులు తేల్చిచెప్పారు. ఇదే సమయంలో పింఛన్లు తీసుకునే లబ్ధిదారులంతా ఆగస్టు ఒకటవ తేదీ నాటికి తమ స్వగ్రామాల్లో ఉండాలని అధికారులు సూచించారు. ఇక పింఛన్ల పంపిణీ నేపథ్యంలో సెర్ప్ సీఈవో ఈ మేరకు కీలక సూచనలు చేశారు. పింఛన్లు పంపిణీ లో ఆగస్టు 1 2024న పంపిణీ కోసం నియమించబడినసిబ్బంది 6గంటలకే పంపిణీని ప్రారంభిస్తారని పేర్కొన్నారు.

**పంపిణీ ఇలా :** మొదటి రోజు 99% పంపిణీ పూర్తి కావాలని, సాంకేతిక సమస్యలు తలెత్తితే రెండవ రోజు పంపిణీ చేయాల్సి ఉంటుందని అంతకుమించి పంపిణీ సమయం పొడిగింపు ఇవ్వబడదని పేర్కొన్నారు. మొదటి రెండు రోజుల పెన్షన్ పంపిణీ పైన అన్ని గ్రామాలలో ప్రెస్ మరియు సోషల్ మీడియా తో పాటు బహిరంగ ప్రదేశాలలో చాటింపు ద్వారా ప్రజలందరికీ తెలియజేయాలని ప్రతి పింఛనుదారునికి ఈ సమాచారం అందించాలని సూచించారు.

**చెల్లింపులపై సెర్ప్ సీఈవో :** 90కంటే ఎక్కువ మంది పింఛన్ దారులు ఒకే సిబ్బందికి మ్యాప్ చేయబడినచోట అటువంటి మ్యాపింగ్ లు తగ్గించాలని, ఈ ప్రక్రియ నేడు పూర్తి చేయాలని ఆదేశించారు. సెక్రటేరియట్ వారిగా పెన్షన్ మొత్తాలు ఇప్పటికే అన్ని ఎంపీడీవో, కమిషనర్లకు పంపబడ్డాయని ఈ మొత్తాలు 31-7-2024న సెక్రటేరియట్ బ్యాంకు ఖాతాలకు జమ చేయబడతాయన్నారు. ఇక బ్యాంకు ఖాతాలో జమైన నగదును 31వ తేదీన విత్డ్రా చేయాలని, ఒకటి, రెండవ తేదీలలో చెల్లింపులు చేయాలన్నారు.

**మిగిలిన మొత్తం మళ్ళీ ఆన్లైన్ లో చెల్లించాలి:** రెండవ తేదీన చెల్లింపు పూర్తి అయిన తర్వాత లబ్ధిదారులకు చెల్లించకుండా మిగిలిపోయిన మొత్తాన్ని రెండు రోజులలోపు సెర్ఫ్ కి తిరిగి చెల్లించాలని పేర్కొన్నారు. చెల్లించని పింఛన్లు అన్నింటిని చెల్లించని కారణాలు సంక్షేమ సహాయకులు 5వ తేదీన లేదా అంతకుముందు ఆన్లైన్లో తప్పనిసరిగా నమోదు చేయాలన్నారు. ఎంపీడీవోలు మరియు కమిషనర్లు మీ సెక్రటేరియట్ పరిధిలో ప్రతి గంట ప్రాతిపదికన పంపిణీని పర్యవేక్షించాలని మొదటి రోజునే పంపిణీ మొత్తం పూర్తి చేసేలా చూసుకోవాలని పేర్కొన్నారు.

## వికసిత్ భారత్ సాధనకు రాష్ట్రాల సహకారం చాలా ముఖ్యం: నీతి ఆయోగ్



దిల్లీ: నీతి ఆయోగ్ సమావేశంలో ప్రధానమంత్రి నరేంద్రమోదీ రాష్ట్రాలకు పలు కీలక సూచనలు చేశారని సీఈవో బీవీఆర్ సుబ్రహ్మణ్యం తెలిపారు. రాష్ట్రపతి భవన్‌లోని కల్చరల్ సెంటర్‌లో శనివారం నీతి ఆయోగ్ సమావేశం జరిగింది. తొమ్మిదవ గవర్నింగ్ కౌన్సిల్ సమావేశానికి ప్రధాని మోదీ అధ్యక్షత వహించారు. సమావేశం అనంతరం వివరాలను నీతి ఆయోగ్ సీఈవో బీవీఆర్ సుబ్రహ్మణ్యం మీడియాకు వెల్లడించారు. "వచ్చే 25 ఏళ్లలో వికసిత్ భారత్ సాధించే దిశగా ప్రధాని మోదీ కీలక సూచనలు చేశారు. మమతా బెనర్జీకి మాట్లాడే అవకాశం ఇవ్వలేదనటం వాస్తవం కాదు. ప్రతి సీఎంకు మాట్లాడేందుకు 7 నిమిషాల సమయం ఇచ్చాం. ప్రధానంగా రెండు అంశాలపై చర్చ జరిగింది. 2047 నాటికి వికసిత్ భారత్ సాకారం అయ్యే ప్రణాళికపై చర్చించాం. దేశంలో ప్రతి ఇంటికీ తాగునీరు, విద్యుత్ వంటి సదుపాయాల కల్పనపై చర్చించాం. వికసిత్ భారత్‌పై కేంద్రం రూపొందించిన డాక్యుమెంట్‌ను వివరించాం. వికసిత్ భారత్ సాధించడంలో రాష్ట్రాల సహకారం చాలా ముఖ్యం. రాష్ట్రాలు అమలు చేయాల్సిన ప్రణాళికలపై సూచనలు చేశాం. వైద్యరంగంలో తీసుకురావాల్సిన సంస్కరణలపై విస్తృతంగా చర్చించాం. సైబర్ సెక్యూరిటీలో అమలు చేయాల్సిన సాంకేతిక పరిజ్ఞానంపై చర్చించాం. అభివృద్ధి విషయంలో రాష్ట్రాల ప్రణాళికలు కూడా నీతి ఆయోగ్ శ్రద్ధగా విన్నది. కొన్ని రాష్ట్రాల సూచనలు, వారి ప్రణాళికలు చాలా బాగున్నాయి. తెలంగాణ, తమిళనాడు, కేరళ సహా పది రాష్ట్రాల నుంచి నీతి ఆయోగ్ సమావేశానికి ఎవరూ పాల్గొనలేదు" అని సీఈవో వివరించారు. పలు రాష్ట్రాల సీఎంలు, కేంద్ర పాలిత ప్రాంతాల లెఫ్టినెంట్ గవర్నర్లు, కేంద్ర మంత్రులతో పాటు నీతి ఆయోగ్ వైస్ ఛైర్మన్, సభ్యులు, ప్రత్యేక ఆహ్వానితులుగా సమావేశంలో పాల్గొన్నారు.

## జగన్ చేసిన నష్టాన్ని పూడ్చే బాధ్యత ప్రజలు ఎన్డీయేకు అప్పగించారు



దిల్లీ: జలశక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్‌తో ఏపీ సీఎం చంద్రబాబు భేటీ అయ్యారు. నీతి ఆయోగ్ భేటీ అనంతరం ఆయనతో ప్రత్యేకంగా సమావేశమై పోలవరం ప్రాజెక్టు అంశంపై చర్చించారు. తాజా ప్రతిపాదనలకు ఆమోదం తెలపాలని కోరారు. అనంతరం చంద్రబాబు మీడియాతో మాట్లాడారు. వైకాపా హయాంలో పోలవరం ప్రాజెక్టును నాశనం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. జగన్ చేసిన నష్టాన్ని పూడ్చే బాధ్యత ప్రజలు ఎన్డీయేకు అప్పగించారన్నారు. పోలవరానికి సంబంధించి పాతబకాయిలు ఇవ్వాలని కోరామని తెలిపారు. గత ఐదేళ్లలో వైకాపా ప్రభుత్వం ఇష్టారాజ్యంగా కేంద్రం నిధులను దారి మళ్లించిందని, ఇదే విషయాన్ని కేంద్రంలోని ఆయా శాఖలు చెబుతున్నాయన్నారు. నవంబర్ నాటికి పోలవరం నిధులు విడుదల చేస్తే ఉపయోగకరంగా ఉంటుందన్నారు. కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు, తెదేపా ఎంపీలు సీఎం వెంట ఉన్నారు.

## జగన్‌లో ఓటమి తెచ్చిన మార్పు - కీలక నిర్ణయం..

అమరావతి :జగన్ లో ఊహించని మార్పు. ముఖ్యమంత్రిగా జగన్ తీరు పైన అనేక విమర్శలు వినిపించాయి. ఓటమికి జగన్ శైలి ఒక కారణంగా విశ్లేషణలు ఉన్నాయి. ఇప్పుడు జగన్ లో అనూహ్య మార్పు కనిపిస్తోంది. గతం కంటే భిన్నంగా వ్యవహరిస్తున్నారు. ముఖ్యమంత్రిగా మీడియాకూ పూర్తి దూరం పాటించిన జగన్..ఇప్పుడు గంటల కొద్దీ మీడియా సమావేశాలు నిర్వహిస్తున్నారు. పార్టీ నేతల కోసం కీలక నిర్ణయం దిశగా జగన్ అడుగులు వేస్తున్నారు.

**జగన్ లో కొత్త మార్పు :** మాజీ సీఎం జగన్ లో పార్టీ శ్రేణులు కోరుకుంటున్న మార్పు మొదలైంది. ముఖ్యమంత్రిగా తమతో జగన్ మమేకం కావాలని నాడు కేడర్ కోరుకుంది. ఎమ్మెల్యేలు సైతం పలు సందర్భాల్లో జగన్ ను కలిసేందుకు ప్రయత్నించినా అప్పాయింట్ మెంట్ దొరకలేదు. నియోజకవర్గాల పనులను సైతం సీఎంఓలో కీలకంగా వ్యవహరించిన ధనుంజయ రెడ్డి నిర్ణయం మేరకే ఉండేది. ముఖ్యమంత్రిగా జగన్ ను కలిసే అవకాశం



లేకపోవటం పైన ఎమ్మెల్యేలు పలు సందర్భాల్లో ఆగ్రహం వ్యక్తం చేసారు.

**ఫలితాల తరువాత :** ముఖ్యమంత్రి అయిన తరువాత జగన్ ప్రజలతో దూరంగా ఉన్నారు. పథకాల అమలు సమయంలో ఏర్పాటు చేసిన సభల్లో పాల్గొనటం మినహా ప్రజలతో మమేకం అయ్యేలా వ్యవహరించ లేదు. పూర్తిగా జగన్ నమ్ముకున్న సలహాదారులు...అధికారులే పాలనలో కీలకంగా వ్యవహరించారు. ఇది పార్టీ నేతలకు రుచించలేదు. ఇక...ఇప్పుడు ఓటమి తరువాత జగన్ లో మార్పు కనిపిస్తోంది. ఈ నెల రోజుల కాలంలోనే నాలుగు సార్లు మీడియా సమావేశాలు నిర్వహించారు. వారితో సమావేశం అవ్వటంతో పాటుగా విందుకు ఆహ్వానించారు.

**కీలక నిర్ణయాలతో :** పార్టీ నేతలకు అందుబాటులో ఉంటున్నారు. త్వరలో పార్టీలో కింది స్థాయి నుంచి పూర్తి ప్రక్షాళన దిశగా జగన్ అడుగులు వేస్తున్నారు. ఇందు కోసం పార్టీ పదవుల్లోనూ మార్పులకు సిద్దమయ్యారు. అదే విధంగా తన తాడేపల్లి నివాసంలోనే ప్రజాదర్బార్ ను ఆగస్టు తొలి వారం నుంచి ప్రారంభించేందుకు సిద్దమయ్యారు. ఇప్పటికే ఈ మేరకు సిబ్బందిని ఏర్పాటు చేసుకున్నారు. పార్టీ నేతల కోసం ప్రతీ రోజు సమయం కేటాయించాలని నిర్ణయించారు. ఆగస్టు 15 తరువాత జిల్లాల పర్యటనలకు జగన్ సిద్దం అవుతున్నారు.

## గోదావరి వరద ముంపు ప్రాంతాల్లో మంత్రుల బృందం పర్యటన

పోలవరం: వైకాపా హయాంలో నిర్వాసితులను గాలికి వదిలేశారని ఏపీ మంత్రులు విమర్శించారు. గోదావరి వరద కారణంగా ఇబ్బందులు పడుతున్న నిర్వాసితులను పరామర్శించాలన్న సీఎం చంద్రబాబు ఆదేశాలతో మంత్రుల బృందం శనివారం పోలవరం విలీన మండలాల్లో పర్యటించింది. వ్యవసాయశాఖ మంత్రి అచ్చెన్నాయుడు, జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, గృహ నిర్మాణ శాఖ మంత్రి పార్థసారథి, హోం మంత్రి వంగలపూడి అనితతో కూడిన మంత్రుల బృందం కుక్కునూరు, వేలేరుపాడు మండలాల్లో పర్యటించింది. కుక్కునూరు మండలం దాచారం పునరావాస కాలనీని సందర్శించిన మంత్రులు.. అక్కడ నిర్వాసితులకు అందుతున్న ప్రభుత్వ సహాయాన్ని పరిశీలించారు. సహాయ కార్యక్రమాలపై బాధితులు, అధికారులను ముఖాముఖి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పునరావాస కాలనీల్లో ఉన్న సమస్యలను బాధితులు మంత్రుల దృష్టికి తెచ్చారు. అనంతరం అక్కడి నుంచి



వేలేరుపాడు మండలం కన్నాయిగుట్ట చేరుకున్న మంత్రులు గోదావరి వరద ప్రవాహాన్ని పరిశీలించారు. వరద ఉద్ధృతి పెరుగుతున్న నేపథ్యంలో ముంపు గ్రామాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని ఆదేశించారు. ప్రస్తుతం పునరావాస కాలనీల్లో తలదాచుకుంటున్న వరద బాధితులకు ప్రభుత్వం తరపున నిత్యావసరాలు అందిస్తున్నామని, వరద తగ్గిన తర్వాత ఒక్కో కుటుంబానికి రూ.3 వేల చొప్పున ఆర్థిక సాయం అందిస్తామని మంత్రి నిమ్మల రామానాయుడు తెలిపారు.

## జగన్.. మీకు ఎందుకు సంఘీభావం ప్రకటించాలి?: షర్మిల

అమరావతి: జగన్.. మీ ధర్నాకు సంఘీభావం ఎందుకు ప్రకటించాలి? అని ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ప్రశ్నించారు. ఆమె ఈ మేరకు 'ఎక్స్'లో పోస్టు చేశారు. "పార్టీ ఉనికి కోసం దిల్లీలో కపట నాటకం ఆడినందుకా? వ్యక్తిగత హత్యకు రాజకీయ రంగు పులిమినందుకా? 5 ఏళ్లు భాజపాతో అక్రమ సంబంధం పెట్టుకుని విభజన హక్కులు, ప్రత్యేక హోదాను వారికి తాకట్టు పెట్టినందుకా? మణిపూర్ ఘటనపై ఇన్నాళ్లు నోరెత్తని మీకు ఉన్నట్లుండి అక్కడి పరిస్థితులు గుర్తుకురావడం విడ్డూరం. విపక్షాలు పెట్టిన అవిశ్వాస తీర్మానంలో భాజపాకే మద్దతు ఇచ్చారు కదా? వైఎస్ఆర్ వ్యతిరేకించిన మతతత్వ భాజపాకే జై కొట్టారు కదా? మణిపూర్ ఘటనపై కాంగ్రెస్ దేశవ్యాప్త ఉద్యమం చేస్తుంటే



మీ నుంచి సంఘీభావం వచ్చిందా? మీ నిరసనలో నిజం లేదని తెలిసే కాంగ్రెస్ పార్టీ దూరంగా ఉంది. అందులో జగన్ స్వలాభం తప్పా... రాష్ట్రానికి ప్రయోజనం శూన్యమని తెలిసే కాంగ్రెస్ పార్టీ సంఘీభావం తెలపలేదు. సిద్ధం అన్న వాళ్లకు 11 మంది బలం సరిపోలేదా.. ఇప్పుడు కలిసి పోరాడుదాం అంటున్నారు?" అని షర్మిల విమర్శించారు.

## ఉనికి కోసమే ఢిల్లీలో జగన్ డ్రామాలు



విజయవాడ: రెడ్ బుక్ అంటే చాలు.. వైకాపా నేతలకు భయం పట్టుకుందని విజయవాడ ఎంపీ కేశినేని చిన్ని విమర్శించారు. విజయవాడలో ఆయన మీడియాతో మాట్లాడారు. "రెడ్ బుక్‌ను లోకేశ్ ఓపెన్ చేయకూడదని వారు కోరుకుంటున్నారు. ఉనికి కోసమే దిల్లీలో జగన్ ధర్నా డ్రామాలు ఆడుతున్నారు. 36 రాజకీయ హత్యలు అన్నారు.. వివరాలు అడిగితే పారిపోయారు. రాష్ట్రంపై అసత్య ప్రచారం చేస్తే సహించేది లేదు. రాష్ట్ర అభివృద్ధిని జగన్ ఓర్వలేకపోతున్నారు" అని చిన్ని మండిపడ్డారు. "విజయవాడ నుంచి అన్ని నగరాలకు త్వరలోనే ఎయిర్ కనెక్టివిటీ రానుంది. ఇందుకనుగుణంగా కొత్త టెర్మినల్ ఏడాదిలోపే పూర్తి కానుంది. విజయవాడ మహానాడు సెంటర్ నుంచి నిడమానూరు వరకూ ఫ్లై ఓవర్ నిర్మాణానికి నితిన్ గడ్కరీ అంగీకారం తెలిపారు. ఐదు నెలల్లోనే విజయవాడ పశ్చిమ బైపాస్ ప్రజలకు అందుబాటులోకి రానుంది. అమరావతికి 14 నిమిషాల్లోపే చేరుకునేలా పశ్చిమ బైపాస్‌లో రేడియల్ రోడ్లు అనుసంధానిస్తాం. వచ్చే 50 ఏళ్ల అవసరాలకు తగ్గట్టుగా విజయవాడ రైల్వే స్టేషన్‌ను అభివృద్ధి చేస్తాం" అని కేశినేని చిన్ని తెలిపారు.

## శ్రీవారి భక్తులకు మరింత సౌకర్యవంతంగా తితిదే సేవలు

### అదనపు ఈవో వెంకయ్య చౌదరి



తిరుమల: తిరుమల తిరుపతి దేవస్థానం అదనపు ఈవోగా వెంకయ్య చౌదరి శనివారం బాధ్యతలు స్వీకరించారు. అంతకు ముందు శ్రీవారిని దర్శించుకుని వేదపండితుల ఆశీర్వచనం పొందారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. అన్ని విభాగాల అధికారుల సమన్వయంతో స్వామివారి దర్శనానికి వచ్చే భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు కృషి చేస్తానని చెప్పారు. సామాన్య భక్తులకు వేగంగా దర్శనం కల్పించడమే లక్ష్యంగా పనిచేస్తానన్నారు. వేంకటేశ్వరుని ఆశీస్సులతో తితిదే అదనపు ఈవోగా బాధ్యతలు స్వీకరించడం అదృష్టంగా భావిస్తున్నట్లు వెంకయ్య చెప్పారు. తనకు ఈ అవకాశం కల్పించిన ముఖ్యమంత్రి చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలిపారు. అంతకు ముందు తిరుమల క్షేత్ర సాంప్రదాయాన్ని పాటిస్తూ భూ వరాహస్వామిని దర్శించుకున్నారు.

## రూ.2.2 కోట్ల చోరీ కేసు.. గంటల వ్యవధిలో ఛేదించిన పోలీసులు



రాజమహేంద్రవరం: రాజమహేంద్రవరంలోని హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్‌కు చెందిన రూ.2.2 కోట్ల చోరీ కేసును పోలీసులు ఛేదించారు. నిందితుడు అశోక్‌ను అదుపులోకి తీసుకుని.డబ్బును పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటన వివరాలను ఎస్పీ నర్సింహ కిశోర్ మీడియాకు వెల్లడించారు. హెచ్‌డీఎఫ్‌సీ ఏటీఎంలలో డబ్బులు నింపే ఏజెన్సీ తరపున అశోక్ పనిచేస్తున్నాడని.. పక్కా ప్రణాళికతోనే అతడు నగదు ఎత్తుకెళ్లినట్లు చెప్పారు. బ్యాంకు సిబ్బంది, సెక్యూరిటీ కళ్లు గప్పి అశోక్ పరారైనట్లు తెలిపారు. ఫిర్యాదు అందగానే 5 ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసి గంటల వ్యవధిలో కేసును ఛేదించినట్లు చెప్పారు. నిందితుడు విలాసాలకు అలవాటు పడి చోరీకి ప్లాన్ చేశాడని వివరించారు. ఏటీఎంలకు ఎప్పుడు ఎక్కువ డబ్బులు వస్తాయో ముందుగానే గుర్తించి చోరీకి తేదీని కూడా నిందితుడు ముందుగానే నిర్ణయించుకున్నాడని తెలిపారు. సాంకేతిక ఆధారాలు.. సీసీ కెమెరాల ఆధారంగా నిందితుడిని పట్టుకున్నట్లు ఎస్పీ వివరించారు. మాచరమెట్లకు చెందిన వాసంశెట్టి అశోక్‌కుమార్(27) డిగ్రీ చేశాడు. రాజమహేంద్రవరంలోని ఏటీఎంలలో నగదు నింపే హెచ్‌టీసీ అనే ప్రైవేటు ఏజెన్సీ సంస్థలో తాత్కాలిక ఉద్యోగిగా పనిచేస్తున్నాడు. నగరంలోని హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకుకు సంబంధించిన 11 ఏటీఎంల్లో నగదు నింపేందుకు శుక్రవారం మధ్యాహ్నం ఏజెన్సీ ఇచ్చిన రూ.2,20,50,000 చెక్కును దానవాయిపేట హెచ్‌డీఎఫ్‌సీ శాఖకు వెళ్లి నగదుగా మార్చాడు. ఆ సొమ్ము ఇనుప పెట్టెలో సర్దుకుని వ్యక్తిగత కారులో పరారయ్యాడు. పోలీసులు అతడి సెల్‌ఫోనును ట్రాక్ చేసి పట్టుకున్నారు.

# ఏపీజే అబ్దుల్ కలాంకి ఘన నివాళులు



రాయల్ జర్నలిజం ( రాయచోటి ) జూలై 27 : స్థానిక పెట్రోల్ బంక్ వద్ద మాజీ రాష్ట్రపతి ఏపీజే అబ్దుల్ కలాం వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి గజమాల వేసి రాయచోటి మున్సిపల్ చైర్మన్ ఫయాజ్ భాష మరియు కౌన్సిల్ సభ్యులు ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ ఫయాజ్ బాషా మాట్లాడుతూ ఏపీజే అబ్దుల్ కలాంని మనం ఎలా చూడాలి? ఓ టీచర్ గా చూడాలా? మాజీ రాష్ట్రపతిగా చూడాలా? దేశం గర్వించదగ్గ సైంటిస్ట్ గా చూడాలా? ఒక మిస్సైల్ మాన్ ఆఫ్ ఇండియా గా చూడాలా? అని, ఆయనను ఎలా చూసినా దేశానికి ఆదర్శ శిఖరం అని కీర్తించారు. 1998 భారత దేశపు అణు పరీక్షలలో కీలకమైన, సంస్థాగత, సాంకేతిక రాజకీయ పాత్ర పోషించారు. 2020 నాటికి భారతదేశాన్ని ఒక అభివృద్ధి చెందిన దేశంగా మార్చడానికి అభివృద్ధి ప్రాణాలికలు సూచించారు. భారతదేశ అత్యున్నత పౌర పురస్కారమైన భారత్ రత్నాతో సహా అనేక ప్రతిష్టాత్మక అవార్డులు అందుకున్నారన్నారు. అలాంటి మహనీయుడు అడుగుజాడల్లో ప్రతి ఒక్కరు నడవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్స్ అల్తాఫ్, గౌస్ ఖాన్, ఈశ్వర్ ప్రసాద్, వైఎస్ఆర్ సీపీ నాయకులు సయ్యద్ షబ్బీర్, ఫయాజ్ అహ్మద్, సుగువాసిశామ్, రియాజ్ టు, జానం రవీంద్ర యాదవ్, జావేద్, వైయస్ఆర్ ఖదీర్, ఖలీల్ బైగ్, జుబేర్ ఖాదర్ పాల్గొన్నారు.

# ఒకటో తారీకు ఉదయం 6 గంటల నుంచి పంపిణీ జరగాలి

## జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి




రాయల్ జర్నలిజం ( రాయచోటి ) జూలై 27 : అన్నమయ్య జిల్లాలో ఒకటో తారీఖున 100% శాతం ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ జరగాలని, ఒకటో తారీకు ఉదయం 6 గంటల నుంచి పంపిణీ జరగాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి అధికారులను ఆదేశించారు. శనివారం ఉదయం రాయచోటి కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు పి డి డిఆర్డిఏ, మున్సిపల్ కమిషనర్లు, డిపిఓ, ఎంపీడీవోలు, డి ఎల్ డి ఓ లు, ఎల్డీఎం, తదితర అధికారులతో ఆగస్టు 1 జరగబోయే ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమం పై జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ. అన్నమయ్య జిల్లాలో 2,22,313 మంది పింఛన్ లబ్ధిదారులకు 94 కోట్ల 34 లక్షల నగదును పంపిణీ చేయబడుతుందన్నారు. జూలై 31 వ తారీకు కల్లా నగదు మొత్తాన్ని బ్యాంకుల నుంచి విత్ డ్రా చేసుకోవాలని, గత నెలలో ఏ సిబ్బందితో అయితే పింఛన్ల పంపిణీ చేయించారో వారిని మాత్రమే ఈ నెల కూడా ఉపయోగించుకోవాలని, ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు, డిపిఓ, తదితర అధికారులను ఆదేశించారు. వాలంటీర్లని పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ఉపయోగించరాదని ఈ సందర్భంగా తెలియజేశారు. గత నెలలో పింఛన్లను పొందిన లబ్ధిదారులందరికీ ఈ నెలలో కూడా పింఛను అందజేయాలని, ఏ ఒక్కరిని మినహాయించకూడదన్నారు. అందుబాటులో లేని వారు, ఆసుపత్రులలో చికిత్స తీసుకుంటున్నారు తప్ప మిగతా 99 శాతం పింఛన్ల పంపిణీ ఒకటో తారీకు నే జరగాలన్నారు. జిల్లా ఎల్డిఎం ఆంజనేయులును ఉద్దేశించి మాట్లాడుతూ. జిల్లాలో ఉన్న అన్ని బ్యాంకుల మేనేజర్లతో టెలి కాన్ఫరెన్స్ ఏర్పాటు చేసుకొని ఎంపీడీవోలు మరియు ఇతర అధికారులకు జూలై 31 వ తారీకు కల్లా నగదు అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. లబ్ధిదారులకు ముందస్తు సమాచారాన్ని టామ్ టామ్ మరియు ఇతర మాధ్యమాల ద్వారా అందించి వారు ఇంటి వద్దనే ఉండేలా చూడాలన్నారు. ఒకటో తారీకు ఉదయం 6 గంటలకు పంపిణీ మొదలు పెట్టాలన్నారు. పింఛన్ల పంపిణీ జరిగేటప్పుడు ప్రజలందరూ గుమి కూడకుండా చూడాలన్నారు. గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు మంత్రులు లేదా ఎమ్మెల్యేలు ఈ కార్యక్రమంలో పాల్గొనేటప్పుడు ఏ ఇంటిలో అయితే పింఛను పంపిణీ జరుగుతుందో ఆ ఇంటి వారు మాత్రమే పింఛను పొందేలా చూడాలని, టెంటు వేసి ప్రజలందరినీ గుమి కూడేల చేయకూడదన్నారు. పింఛన్ల పంపిణీ పై ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని జిల్లా సంయుక్త కలెక్టర్ ను, మండల ప్రత్యేక అధికారులను ఆదేశించారుఈ సమావేశంలో జిల్లా సంయుక్త కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్, పిడి డి ఆర్ డి ఏ సత్యనారాయణ, డి ఎల్ డి ఓ లక్ష్మీపతి, ఎల్ డి ఎం ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

# అబ్దుల్ కలాం ఆశయాలను కాపాడాలి



రాయల్ జర్నలిజం ( బాపట్ల ) జూలై 27 : అబ్దుల్ కలాం ఆశయాలను యువత ప్రతిఒక్కరూ సాకారం చేయాలని వైసిపి నాయకులు చల్లా రామయ్య కోరారు. శనివారం పట్టణంలో మాజీ రాష్ట్రపతి భారతరత్న ఏపీజే అబ్దుల్ కలాం 9వ వర్ధంతి సందర్భంగా బాపట్ల జిల్లా వైయస్సార్సీపీ దివ్యాంగుల విభాగం అధ్యక్షులు చల్లా రామయ్య అబ్దుల్ కలాం విగ్రహానికి పూలమాలలు వేసి ఘననివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో చల్లా రామయ్య మాట్లాడుతూ దేశం కోసం దేశప్రజల కోసం అబ్దుల్ కలాం చేసిన సేవలు గర్వనీయమని తెలిపారు. విద్యకు ఎక్కువ ప్రాధాన్యతను ఇస్తూ ప్రతిఒక్కరూ మనోధైర్యంతో ముందుకు వెళ్ళాలని అబ్దుల్ కలాం యువతకు ఎంతో ఆదర్శంగా నిలిచారని అన్నారు. అబ్దుల్ కలాం పేదరికంలో కూడా ఎన్నో కష్టాలను ఓర్చి మంచి ఉన్నత చదువులు చదువుకుని భారత అణుఆయుధ పితామహుడిగా రాష్ట్రపతిగా దేశప్రజలకు ఎనలేని సేవలను అందించి చరిత్రలో చిరస్మరణీయుడిగా నిలిచారని చల్లా రామయ్య ఈ సందర్భంగా మాట్లాడారు.ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు సముద్రాలు గౌడ్, గుంజి ఏడుకొండలు, షేక్ నాయిబా, భోగిరెడ్డి శ్రీనివాసరెడ్డి, డి.ఎలీషా తదితరులు పాల్గొన్నారు.

# సబ్ కలెక్టర్ కార్యాలయంలో రికార్డుల దగ్ధం చేసిన నిందితులను అరెస్టు చేయాలి

- అన్నమయ్య జిల్లా మాజీ కలెక్టర్ గిరీశం పైన విచారణ జరపాలి
- సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జి.ఈశ్వరయ్య



రాయల్ జర్నలిజం ( మదనపల్లి ) జూలై 27 : మదనపల్లి సబ్ కలెక్టర్ కార్యాలయంలో ప్రభుత్వ రికార్డులను దగ్ధం చేసిన వారిపైన కఠిన చర్యలు తీసుకోవాలని సిపిఐ ఆధ్వర్యంలో సబ్ కలెక్టర్ కార్యాలయం ముందు నిరసన.ఈ సందర్భంగా ఈశ్వరయ్య మాట్లాడుతూ మదనపల్లి రెవెన్యూ డివిజన్ పరిధిలో రెవెన్యూ అధికారులు భూకబ్జాదారులు కలిసి రాజకీయ అండదండలతో వెయ్యి ఎకరాలకు పైగా ప్రభుత్వ భూములు వాగులు,వంకలో చెరువులు కబ్జాలు చేశారని,వాటి ఫేక్ రికార్డులను సృష్టించి, 22-%గూ% రికార్డులలో గోల్మాల్ చేశారని ఈ నేపథ్యంలోనే వీరు ప్రభుత్వ రికార్డును పూర్తిగా దగ్ధం చేశారు అన్నారు. ఈ సంఘటన జరిగి వారం రోజులు గడుస్తున్న దర్యాప్తు మందకొడిగా జరుగుతుందని,ఈ సంఘటన వెనుక ఏ రాజకీయ పార్టీ నాయకులు ఉన్నా పార్టీలకతీతంగా దర్యాప్తు చేసి అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. రాజకీయ సర్దుబాటు చర్యల్లో భాగంగా రెడ్ భుక్ చింపద్దని ప్రభుత్వానికి హెచ్చరించారు. మదనపల్లి మండలంలో వేలాది ప్రభుత్వ భూములు కబ్జా అయినాయని వీటన్నిటి పైన సమగ్రమైన విచారణ జరిపించాలని,పాలక ప్రతిపక్ష పార్టీల దగ్గర సమాచారం లేకపోతే భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ గా మేము కబ్జాకు గురైన భూముల పూర్తి వివరాలు ఇస్తామని అన్నారు. గతంలో అన్నమయ్య జిల్లా కలెక్టర్ గా పనిచేసిన గిరీశ పైన విచారణ జరిపించాలన్నారు. ఈ కుట్రను భారత కమ్యూనిస్టు పార్టీ బయటపెట్టింది,రాజకీయ సర్దుబాట్ల కోసం ప్రయత్నం చేస్తే రాష్ట్ర వ్యాప్తంగా పోరాటం చేస్తామన్నారు.రెవెన్యూ ప్రధాన కార్యదర్శి సిషోడియ మదనపల్లి సబ్ కలెక్టర్ కార్యాలయంలో ఒక్కరోజు పిర్యాదులు స్వీకరిస్తేనే ఐదు వందలకు పైగా పిర్యాదులు వచ్చాయని,రెవెన్యూ డివిజన్ పరిధిలో వేలాది మంది పేదలు కబ్జాదారులు కూరల్లో చిక్కుకున్నారని వీరందరికీ విముక్తి కలిగించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కృష్ణప్ప సాంబశివ మదనపల్లి నియోజకవర్గ కార్యదర్శి కె మురళి మాధవ్,రెడ్డి, తిరుమల,కమలాకర్, శ్రీనాథ్, రాహుల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కలియుగ ప్రత్యక్ష దైవం అబ్దుల్ కలాం



రాయల్ జర్నలిజం ( బాపట్ల ) జూలై 27 : కలియుగం లో ప్రత్యక్ష దైవంగా డా. ఏ.పి.జే అబ్దుల్ కలాం ను నియోజకవర్గ శాసనసభ్యులు వేగేశన నరెంద్రవర్మ అభివర్ణించారు. శుక్రవారం అబ్దుల్ కలాం 9 వ వర్ధంతి సందర్భంగా రాజకీయాలకు అతీతంగా స్థానిక పురపాలక సంఘ కార్యాలయం వద్ద గల అబ్దుల్ కలాం విగ్రహానికి శాసనసభ్యులు వేగేశన నరెంద్రవర్మ ఘన నివాళ్ళు అర్పించారు. నాయకులతో కలిసి అబ్దుల్ కలాం విగ్రహానికి పూలమాలలు వేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ అబ్దుల్ కలాం కలియుగంలో మనుషుల వెంట తిరిగిన దైవం అని, ఆయన దేశానికి అందించిన సేవలు ఎంతో విసిష్టమైనవని తెలిపారు. మిలిటరీ రంగంలో భారత దేశాన్ని ఎంతో అభివృద్ధి పరచిన గొప్ప వ్యక్తి అబ్దుల్ కలాం అని కొనియాడారు. నేటి యువత అబ్దుల్ కలాం జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని ఉన్నత శికరాలకు చేరుకోవడంతో పాటుగా భారత దేశ గొప్పదనాన్ని ప్రపంచానికి చాటాలని కోరారు. పార్టీలకు, రాజకీయాలకు అతీతంగా అబ్దుల్ కలాం కు నివాళ్ళు అర్పించడం జరిగిందని తెలిపారు. కార్యక్రమంలో జనసేన పార్టీ బాపట్ల నియోజకవర్గ సమన్వయకర్త నామన శివన్నారాయణ, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు గంటా అంజిబాబు, తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షులు గొల్లపల్లి శ్రీనివాసరావు, భారతీయ జనతా పార్టీ నాయకులు, తెలుగుదేశం పార్టీ నాయకులు, జనసేన పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# దివ్యాంగులకు స్మిత అగర్వాల్ క్షమాపణ చెప్పాలి



రాయల్ జర్నలిజం ( లక్కిరెడ్డిపల్లె ) జూలై 27 : దివ్యాంగుల పట్ల అనుచిత వ్యాఖ్యలు చేసిన స్మిత అగర్వాల్ క్షమాపణ చెప్పాలని లక్కిరెడ్డిపల్లి మండల దివ్యాంగుల సంఘం అధ్యక్షుడు కాలువ చంద్రశేఖర్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైకల్యం మా శరీరానికి కానీ మనసుకు కాదు, భారత రాజ్యాంగంలో ఆర్టికల్ 41 లో పేర్కొన్నట్లు వికలాంగుల అభివృద్ధికి ప్రభుత్వం దోహదం చేయాలని, పరిపాలనలో ఉన్న ఒక ఐఏఎస్ ఆఫీసర్ ఈ విధంగా కించపరుస్తూ మాట్లాడడం శోచనీయం అన్నారు. స్మిత అగర్వాల్ క్షమాపణ చెప్పకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన చేస్తామని ఆయన తెలిపారు.

# మిస్సైల్ మ్యాన్‌కు మాజీ జవాన్‌ల ఘన నివాళ్ళు



రాయల్ జర్నలిజం ( బాపట్ల ) జూలై 27 : మాజీ రాష్ట్రపతి భారత రత్న డాక్టర్ ఏపిజె అబ్దుల్ కలాం తొమ్మిదవ వర్ధంతి సందర్భంగా బాపట్ల పట్టణం లోని మున్సిపల్ ఆఫీసు దగ్గర గల ఏపిజె అబ్దుల్ కలాం విగ్రహానికి బాపట్ల జిల్లా మాజీ సైనిక సంక్షేమ సంఘం అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు ఆధ్వర్యంలో మాజీ సైనికులు పూల మాలలుతో ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎంపీటీసీ తాండ్ర సాంబశివరావు మాట్లాడుతూ భారత దేశ యువత కోసం భవిత కోసం ఆజన్మాంతం కృషి చేసిన మహనీయుడు అబ్దుల్ కలామ్ అని కొనియాడారు. శత్రుదేశాల వెన్నులో వణుకు పుట్టే విధంగా భారతదేశ రక్షణ రంగం దృఢంగా ఉండటానికి కారణం అబ్దుల్ కలాం అందించిన మిసైల్సే కారణం అని తెలియజేశారు. మిసైల్ మ్యాన్ ఆఫ్ ఇండియా గా పేరు పొందిన ఏకైక వ్యక్తి అబ్దుల్ కలాం అని కొనియాడి, అలాంటి మహోన్నతమైన వ్యక్తి మన మధ్య లేకపోవటం బాధాకరం అని తెలియ జేశారు. అంతిమంగా మాజీ సైనికులతో కలిసి భారత రత్న డాక్టర్ ఏ పి జె అబ్దుల్ కలాం కి జోహార్లు అర్పించి భారతమాతకు జేజేలు పలికారు. కార్యక్రమంలో అబ్దుల్ కలాం విగ్రహ వ్యవస్థాపక అధ్యక్షులు పఠాన్ రాజేష్, ఉమ్మడి గుంటూరు జిల్లా కో ఆర్డినేషన్ కమిటీ అధ్యక్షులు సుంకర శేషగిరి రావు, సీనియర్ మాజీ సైనికులు అబ్దుల్ రజాక్, షేక్ కరిముల్ల, బాలా శివా రెడ్డి, డి వెంకటేశ్వర్లు, ఊరీడ నాగరాజు, బసివి రెడ్డి, పసుపులేటి ప్రసాద్, ఆడే కిషోర్, పీఠ సారథి మొదలగు మాజీ సైనికులు పాల్గొన్నారు.

# తీర ప్రాంతాల్లో భద్రత చర్యలు పటిష్టం చేయాలి



రాయల్ జర్నలిజం ( బాపట్ల ) జూలై 27 : వారాంతాల్లో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలోని వివిధ ప్రాంతాల నుండి అధిక సంఖ్యలో యాత్రికులు బాపట్ల జిల్లాలోని సూర్యలంక, వాడరేవు, రామాపురం బీచ్ లకు వచ్చే అవకాశం ఉందని, దానికి తగిన విధంగా భద్రత చర్యలు తీసుకోవాలని, యాత్రికులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా తగిన చర్యలు తీసుకోవాలని, ఎవరైన యాత్రికులు ప్రమాదాలకు గురైతే రక్షించడానికి సముద్ర తీరాలలో గజ ఈతగాళ్లను అప్రమత్తంగా ఉంచాలని ఎస్పీ తుషార్ డూడి పోలీసు అధికారులను ఆదేశించారు. ఎస్పీ ఆదేశాల మేరకు శనివారం బాపట్ల డిఎస్పి సిహెచ్ మురళీకృష్ణ సూర్యలంక సముద్ర తీరాన్ని సందర్శించినారు. పోలీస్ ఔట్ పోస్ట్ ను, టవర్స్ ను పరిశీలించారు. ప్రతిక్షణం అప్రమత్తంగా వ్యవహరించాలని గజ ఈతగాళ్లను ఆదేశించినారు. సముద్రంలో నిర్దిష్ట లోతులో ఏర్పాటుచేసిన ఎరుపు రంగు జెండాలను దాటి యాత్రికులు ఎవరు సముద్రంలోకి వెళ్లకుండా చూసుకోవాలన్నారు. ఎప్పటికప్పుడు పబ్లిక్ అడ్రెస్సింగ్ సిస్టం ద్వారా యాత్రికులను అప్రమత్తం చేస్తూ ఉండాలని సూచించారు. పోలీస్ అధికారులు, సిబ్బంది, మెరైన్ సిబ్బంది సముద్ర తీరంలో సమర్థవంతంగా గస్తీ విధులు నిర్వహించాలన్నారు. మద్యం సేవించి ఎవరు సముద్రంలోకి దిగకుండా తగిన చర్యలు తీసుకోవాలన్నారు. ఎవరైనా ఆకతాయిలు యాత్రికులను ఇబ్బందులకు గురి చేస్తున్నా, అసభ్యకరంగా ప్రవర్తిస్తున్న వెంటనే వారిపై తగిన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పోలీస్ అధికారులను ఆదేశించినారు. యాత్రికులు పోలీస్ అదికారులు, సిబ్బంది యొక్క సూచనలు పాటిస్తూ సముద్ర తీరంలో ఆహ్లాదకరంగా గడిపి సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బాపట్ల డిఎస్పి తో పాటు బాపట్ల రూరల్ సీఐ శ్రీహరి, మెరైన్, ఇతర పోలీస్ అదికారులు, సిబ్బంది, గజ ఈతగాళు ఉన్నారు.

# అమర వీరసైనికులకు ఘన నివాళ్ళు




రాయల్ జర్నలిజం ( బాపట్ల ) జూలై 27 : దేశసేవకులైన మాజీసైనికులను బాపట్ల నియోజకవర్గం శాసనసభ్యులు నరేంద్ర వర్మ శనివారం సన్మానించారు. కార్గిల్ దినోత్సవం సందర్భంగా అమరవీరులైన సైనికులకు జోహార్ నినాదాలతో అమర వీరుల సైనిక స్థూపానికి నివాళులర్పించి అనంతరం మాజీసైనికులను సన్మానించారు. కార్యక్రమానికి ముఖ్య కార్యదర్శి షేక్ కాలేషా అధ్యక్షత వహించారు. ముఖ్య అతిధిగా విచ్చేసిన బాపట్ల నియోజకవర్గం ఎం ఎల్ ఏ నరేంద్ర వర్మ ను మాజీసైనికులు ఘనంగా సన్మానించారు. 540 మంది సభ్యులు గల బాపట్ల మాజీసైనికుల సంక్షేమ అసోసియేషన్ జిల్లాలో మాత్రమే కాక రాష్ట్రం లో నున్న 26 జిల్లాలకు చెందిన త్రిదళ మాజీసైనికులకు బాపట్ల లో గల కార్యాలయం నందు అందించిన మరియు అందిస్తున్న సేవలను ఇండియన్ ఎక్స్ సర్వీసెస్ లీగ్ ఢిల్లీ వారి రాష్ట్ర ముఖ్య కార్యదర్శి రెడ్డి శ్రీనివాస వర ప్రసాద్ వివరించారు. మాజీసైనికులు దేశానికి వెన్నుముఖ లాంటివారని వర్ణిస్తూ నేను కూడా దేశానికి సేవ చేయాలని నేవీ నందు ప్రయత్నం చేశానని తెలియచేశారు. రైతులకు ప్రభుత్వం చేస్తున్న సేవలను వివరిస్తూ మాజీసైనికులన సేవలను కొనియాడుతూ మా సహాయ సహకారాలు ఉంటాయని అన్నారు. దేశసేవలో ప్రాణాలు కోల్పోయిన బాపట్ల వాసి రజ్జు బాషా తల్లి దర్యాబి తో మాట్లాడి కుటుంబవిషయాలు తెసులుకున్నారు. మాజీసైనికులతో చర్చిస్తూ వారి సమస్యలను తెలుసుకొని సత్వరమే పరిష్కరిస్తామని అన్నారు. వందేమాతరం గీతం తో ప్రారంభమైన మాజీసైనికుల సమావేశం జనగణమణ గీతం తో ముగిసింది. ఉపాధ్యక్షులు ఖాదర్ మస్తాన్, సంయుక్త కార్యదర్శి షేక్ ఏస్దాని, కోశాధికారి వంశీ కృష్ణ, యుద్ధవీరులు, వీర నారీమణులు, సభ్యులు లక్ష్మి నారాయణ, కామరాజు, శ్రీనివాస రెడ్డి, వీర నాగేశ్వర రావు, రాఘవయ్య, లక్ష్మి, దర్యాబి, అలీ, ప్రశాంత్ కుమార్, వసంత రావు, మొహినుద్దీన్ మరియు అధికశాతం లో మాజీసైనికులు వితంతువులు పాల్గొన్నారు.

# దేశ రక్షణ రంగ సార్వభౌమత్వ సాధనలో అబ్దుల్ కలాం పాత్ర అద్వితీయం



రాయల్ జర్నలిజం ( బాపట్ల ) జూలై 27 : దేశ రక్షణ రంగ సార్వభౌమత్వ సాధనలో మాజీ రాష్ట్రపతి ఏ పి జె అబ్దుల్ కలాం పాత్ర అద్వితీయమైనది. క్షిపణి శాస్త్రవేత్తగా దేశానికి ఆయన అందించిన సేవలు నిరుపమానమైనవి. రాష్ట్రపతిగా ఆయన నెలకొల్పిన సంప్రదాయాలు అనన్య సామాన్యమైనవి. నీతి, నిజాయితీ, నిరాడంబరత, నిస్వార్ధపరత్వం వంటి విలువలకు ఆయన పట్టం కట్టారు. యువతకు ఆయన చూపిన మార్గదర్శకత్వం అద్భుతమైనది. వారిని ఆదర్శంగా తీసుకొని దేశ అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరు పాటు పడాలి. కలాం 9వ వర్ధంతి సందర్భంగా శనివారం ఫోరం ఫర్ బెటర్ బాపట్ల ఆధ్వర్యంలో మండల కార్యాల యం వద్ద గల ఆయన విగ్రహా నికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ కార్య క్రమంలో మండల విద్యాశా ఖాధికారి (2) దేవరకొండ ప్రసాదరావు, ఫోరం కార్యదర్శి డాక్టర్ వి సి సాయిబాబు, న్యాయవాదులు జమ్రుద్ బాషా, టీ భాస్కర రావు, నాయకులు దోనెపూడి రవి, శ్రీనివాస రావు తదితరులు పాల్గొన్నారు.

# అబ్దుల్ కలాం యువతకు స్ఫూర్తిదాయకం

### తేదేపా పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్ మోహన్ రాజు

రాయల్ జర్నలిజం (రాజంపేట) జులై 27 : భారతదేశానికి తొలి మిస్సైల్ పరిచయం చేసిన మాజీ రాష్ట్రపతి వర్యులు,స్వర్గీయ అబ్దుల్ కలాం ప్రపంచ పటంలో భారతదేశాన్ని మిషెల్ పరిజ్ఞానంలో మొదటి వరుసలో ప్రపంచానికి పరిచయం చేసిన మహానుభావులు డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం అని తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్ మోహన్ రాజు ఈసందర్భంగా తెలియజేశారు. అబ్దుల్ కలాం 9వ వర్ధంతి సందర్భంగా తన క్యాంపు కార్యాలయం నందు తెలుగుదేశం పార్టీ నాయకులతో కలిసి వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈసందర్భంగా జగన్ మోహన్ రాజు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ప్రజల కోసం అతి తక్కువ ధరకే స్టంట్ ను పరిచయం చేసిన గొప్ప మహనీయుడు అబ్దుల్ కలాం అని కొనియాడారు. అదేవిధంగా విద్యార్థుల్లో ఉన్న మేధోశక్తిని పెంపొందించడానికి భారతదేశంలోని అత్యంత విద్యావంతులు విద్యను అభ్యసించే ఐఐటి త్రిబుల్ ఐటీ మొదలగు భారత దేశ విద్యాసంస్థలలో విద్యార్థుల కోసం ప్రత్యేకంగా సెమినార్స్ ఏర్పాటు చేయించి తద్వారా వారి నైపుణ్యాభివృద్ధికి తోడ్పడే వారన్నారు. ఇటువంటి మహనీయుడు,గొప్ప మేధోశక్తి కలిగిన అబ్దుల్ కలాం ని చంద్రబాబు సారథ్యంలో మైనారిటీ వర్గానికి చెందిన ఒక శాస్త్రవేత్తను భారతదేశానికి రాష్ట్రపతిగా ప్రతిపాదించారని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈకార్యక్రమంలో రోడ్డు రవాణా రాష్ట్ర మాజీ డైరెక్టర్ గుల్జార్ భాష, పార్లమెంట్ కార్య నిర్వాహక కార్యదర్శి కోవూరు సుబ్రహ్మణ్యం



నాయుడు, పట్టణ అధ్యక్షులు దగ్గుబాటి సుబ్రహ్మణ్యం నాయుడు, మైనారిటీ సెల్ అధ్యక్షులు ఎస్కే కరీమ్, మాజీ కౌన్సిలర్ జీలాని భాష, సీనియర్ నాయకులు తుపాకుల బాషా, పాల్గొన్నారు.

# ఆర్టీసీ బస్సును బోర్ మరమతలు చేసే వాహనం తాకడంతో అద్దాల ధ్వంసం



రాయల్ జర్నలిజం ( రామసముద్రం ) జులై 27 : రామసముద్రం మండల కేంద్రంలో ప్రధానంగా చెక్ పోస్ట్ కోడలి నందు మదనపల్లి నుంచి వచ్చే ఆర్టీసీ బస్సులు,ముల్బగల్ నుంచి వచ్చే ప్రైవేటు వాహనాలు చెక్ పోస్ట్ కూడలి లోనే రివర్స్ వేసుకొని యి. పోలీసులు ఎన్నిసార్లు మొరపెట్టుకున్న అక్కడే బస్సులు తిప్పుకొని వెళ్తుంటారు. ట్రాఫిక్ జనసంచారం ఎక్కువగా ఉండటంతో శనివారం మధ్యాహ్నం మదనపల్లి నుంచి వచ్చిన ఆర్టీసీ బస్సు కు బోరు మరమ్మతులు చేసే వాహనం తాకడంతో బస్సు అద్దాలు ధ్వంసం అయిపోయాయి. దీనిపైన బస్సు డ్రైవర్ కండక్టర్ ఆర్టిసి అధికారులకు ఫిర్యాదు చేశారు. ఇకనైనా బస్సులు చెక్పోస్ట్ కూడలి నందు రివర్స్ వేయరాదని ప్రజలు కోరుకుంటున్నారు.

# పింఛన్ల పంపిణీకి సచివాలయ సిబ్బంది సిద్ధంగా ఉండాలి

### ప్రజాసమాచార అధికారి రమణ



రాయల్ జర్నలిజం ( రామసముద్రం ) జూలై 27 : రామసముద్రం మండల కేంద్రంలోని ప్రజా పరిషత్ కార్యాలయం నందు ప్రజా సమాచార అధికారి రమణ సచివాలయ సిబ్బందితో సమావేశం నిర్వహించారు. శనివారం జిల్లా కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పంచాయతీ కార్యదర్శులకు పలు మార్గదర్శకాలని సూచించారు. ఆగస్ట్ 1వ తేదీ నెలకి సంబంధించిన ఎన్టీఆర్ భరోసా పింఛన్లను ఉదయం 6 గంటలకు ప్రారంభించాలని సకాలంలో నగదును బ్యాంకుల ద్వారా తీసుకొని సకాలంలో లబ్ధిదారులకు అందించాలని సూచించారు. ఒకటవ తేదీ ఉదయం నుంచి సాయంత్రం లోపల 90% పూర్తయ్యేలా చూడాలని తెలిపారు.

# పదవీ విరమణ పొందిన ఎంపీడీవో నారాయణస్వామికి ఘన సన్మానం



రాయల్ జర్నలిజం ( రామసముద్రం ) జులై 27 : రామసముద్రం ఎంపిడిఓ గా పనిచేసి పదవీ విరమణ చేసిన నారాయణ స్వామి ని సచివాలయ సిబ్బంది శనివారం ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా ఇంచార్జ్ ఎంపిడిఓ బానుప్రసాద్ మాట్లాడుతూ తామిద్దరం ఒకే సారి జిల్లాలో ఎంపిడిఓ లు గా పదవులు స్వీకరించామని,నారాయణస్వామి అంకిత బావంతో పనిచేసి ప్రజల మన్ననలు పొందారని కొనియాడారు. ఈ సందర్భంగా నారాయణస్వామి మాట్లాడుతూ తాను ఉద్యోగ బాధ్యత స్వీకరించి 35ఏళ్ళు గా ప్రజలకు సేవలు అందించే అవకాశం లభించడం హర్షణీయం అని అన్నారు. మొదట ఉద్యోగ బాధ్యత లు స్వీకరించిన అనంతపురం జిల్లాలో అనేక మండలాల్లో పని చేశానని. ఒక సంవత్సరం ముందు బదిలీపై రామసముద్రం వచ్చానని, తన ఉద్యోగం మొత్తం విధుల పట్ల అంకిత బావంతో పనిచేయడంతో వృత్తి పరంగా అనేక సార్లు అవార్డు లు, సన్మానాలు అందుకున్నానన్నారు. రామసముద్రం లో ఉద్యోగ రీత్యా తనకు సహాయ సహకారాలకు అందించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం లో ఇంచార్జి ఎంపిడిఓ బానుప్రసాద్, రమణ, ఎం ఈవో హేమలత, వినోద్ ఎంపిడిఓ కార్యాలయ సిబ్బంది, సెక్రటరీ లు, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

# మోహన్ రామ్ కు హెడ్ కానిస్టేబుల్ గా పదోన్నతి



రాయల్ జర్నలిజం ( రామసముద్రం ) జూలై 27 : రామసముద్రం పోలీస్ స్టేషన్ లో కానిస్టేబుల్ గా పనిచేస్తున్న ఎ. మోహన్ రామ్ కు హెడ్ కానిస్టేబుల్ గా పదోన్నతి వచ్చింది. ఈ మేరకు జిల్లా ఎస్పీ నుంచి ఉత్తర్వులు అందాయి. మోహన్ రామ్ 2003లో ఏపీ ఎస్పీ పని చేసిన 2009 లో సివిల్ కానిస్టేబుల్ గా ఎంపికైయ్యాడు. చౌడేపల్లి, మదనపల్లి తాలూకా, పుంగనూరు, రామసముద్రం లో పని చేశారు. ఆయన పదోన్నతి పట్ల ఎస్ ఐతో పాటుసహా ఉద్యోగులు అభినందనలు తెలిపారు.

# ఇంటి తాళం పగులకొట్టి నగదు అపహరణ




రాయల్ జర్నలిజం ( బాపట్ల ) జూలై 27 : తాళం పగులకొట్టి గుర్తు తెలియని వ్యక్తులు ఇంట్లోని నగదును అపహరించిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది.. రూరల్ సిఐ శ్రీ హరి తెలిపిన వివరాల మేరకు మండల పరిధిలోని హనుమాన్ నగర్ కు చెందిన కొకి అంకి రెడ్డి అనే వ్యక్తి సువాబు కర్ర కొనుగోలు చేసి అమ్ముకుంటూ జీవనం సాగిస్తారు. ఈ నెల 25వ తేదిన సాయంత్రం 5.00 గంటల సమయంలో ఇంట్లో ఎవ్వరు లేని సమయం గమనించిన గుర్తు తెలియని దుండగులు ఇంటి తాళం పగలగొట్టి, సుత్తి ని గడప దగ్గరే పడవేసినట్లుగా తెలిపారని, ఇంట్లో ఉన్న బీరువాలో దాచుకున్న ఒక లక్ష రూపాయల నగదును అపహరించినట్లుగా గుర్తించగా, పెద్దమనుషుల సమక్షంలో శనివారం బాధితులు గ్రామీణ పోలీస్ స్టేషన్ ను ఆశ్రయించి పిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లుగా సిఐ తెలిపారు.

# గ్రామాలలో పందుల స్వైర విహారం

### బెంబేలెత్తుతున్న రైతులు ప్రజలు

రాయల్ జర్నలిజం ( చెన్నూరు ) జూలై 27 : మండలంలోని కొన్ని గ్రామాల్లో పందులు స్వైర విహారం చేయడంతో స్థానిక ప్రజలు రైతులు బెంబేలెత్తుతున్నారు. ముఖ్యంగా బుడయిపల్లి గ్రామ సమీపంలో ప్రవహిస్తున్న కేసి ఉపకాలవలో గ్రామస్తులు వ్యర్థ పదార్థాలు వేయడంతో పందుల బెడద ఎక్కువగా ఉంది. పందుల సమీపంలో ఉన్న గృహాల వద్ద ఉన్న కోళ్లను తినడంతోపాటు చిన్న పిల్లలకు గాయపరచడం జరుగుతుందని, ముఖ్యంగా చెన్నూరు గ్రామంలో పశువుల కోసం సాగుచేసిన పశుగ్రాసం నాశనం చేస్తున్నాయి.రైతులు జరిగిన నష్టాన్ని పలుసార్లు స్థానిక అధికారులకు తెలియజేయడం జరిగింది. ఈ విషయంపై పందుల పెంపకం దారులకు చెప్పిన స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినా కూడా,ప్రయోజనం లేకుండా పోయింది. పందుల పెంపకం దారులకు అధికారులుహెచ్చరించినా కూడా వారు పందులు మావి కావని ఒకరిపై ఒకరు చెప్పుకోవడం పరిపాటయ్యింది.దీంతో



పందులు గ్రామాల్లో స్వేచ్ఛగా సంచరిస్తున్నాయి .వర్షాకాలం కావడంతో సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని ప్రజలు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు గ్రామాలకు దూరంగా పందులను తగు జాగ్రత్తలతో పెంచుకోవాలని గ్రామాల్లో వదలకూడదని స్థానిక అధికారులు అలాగే పోలీస్ అధికారులు తగు విధంగా చర్యలు తీసుకోవాలని ప్రజలు రైతుల కోరుతున్నారు.

# అబ్దుల్ కలాం జీవితం అందరికీ ఆదర్శప్రాయం



రాయల్ జర్నలిజం ( రాయచోటి ) జులై 27 : స్థానిక పెట్రోల్ బంక్ వద్ద మాజీ రాష్ట్రపతి ఏపీజే అబ్దుల్ కలాం వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి మంత్రివర్యులు రాంప్రసాద్ రెడ్డి సోదరుడు తెలుగుదేశం పార్టీ యువ నాయకులు రాహుల్ రాహుల్ రెడ్డి గజమాలవేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాట్లాడుతూ ఏపీజే అబ్దుల్ కలాం ని మనం ఒక మిస్సైల్ మాన్ ఆఫ్ ఇండియా ఆయనను ఎలా చూసినా దేశానికి గొప్పఆదర్శ నాయకుడు. 1998 భారత దేశపు అణు పరీక్షలలో కీలకమైన, సంస్థాగత, సాంకేతిక రాజకీయ పాత్ర పోషించారు. 2020 నాటికి భారతదేశాన్ని ఒక అభివృద్ధి చెందిన దేశంగా మార్చడానికి అభివృద్ధి ప్రాణాలికలు సూచించారు. భారతదేశ అత్యున్నత పౌర పురస్కారమైన భారత్ రత్నాతో సహా అనేక ప్రతిష్టాత్మక అవార్డులు అందుకున్నారు. అలాంటి మహనీయుడు అడుగుజాడల్లో ప్రతి ఒక్కరు నడవాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు అతావుల్లా మొహమ్మద్ ,ఎస్.కె ఖాదర్బాషా, నసిరుద్దీన్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# కార్గిల్ విజయ్ దివస్ భారీ ర్యాలీ



రాయల్ జర్నలిజం ( రామసముద్రం ) జూలై 27 : రామసముద్రం మండలం లో బీజేపీ యువమోర్చ ఆధ్వర్యంలో పాకిస్తాన్ ను కార్గిల్ యుద్ధం లో భారత్ సైనికులు 527 మంది మరణం పొంది యుద్ధం గెలిచి 25 సంవత్సరాలు అయిన సందర్భంగా కార్గిల్ విజయ్ దివస్ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ లో స్థానిక జెడ్పీ హైస్కూల్ విద్యార్థులు పాల్గొన్నారు. స్థానిక బజారులో వీధి నుండి అంబెడ్కర్ సర్కిల్ వరకు ఈ ర్యాలీ నిర్వహించారు. ఇందులో మండల యువమోర్చ అధ్యక్షులు సుబ్రహ్మణ్యం నాయుడు, జిల్లా యువమోర్చ కార్యదర్శి వీర కుమార్ నాయుడు, మండల అధ్యక్షులు ఇంజం ఆనంద్ కుమార్ నాయుడు, జిల్లా ఉపాధ్యక్షులు బీజేపీ కృష్ణమూర్తి, మండల జనరల్ సెక్రెటరీ . శేఖర్,వెంకటేష్, సోము, తదితరులు పాల్గొన్నారు.

# టిట్కో ఇళ్లను పూర్తి చేసి లబ్ధిదారులకు అప్పగించాలి

### సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బుక్కే విశ్వనాథ నాయక్ డిమాండ్



రాయల్ జర్నలిజం ( రాయచోటి ) జూలై 27 : టిట్కో ఇళ్ళలో పూర్తిచేసి లబ్ధిదారులకు అప్పగించాలని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బుక్కే విశ్వనాథ్ నాయక్, మరియు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వీరు శనివారం నాడు సుండుపల్లి రోడ్డు ప్రక్కన ఉన్న చిట్కో ఇళ్లను పరిశీలించారు ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ టిడిపి హయాంలో నిర్మించిన టిట్కో ఇళ్లను లబ్ధిదారులకు ఇవ్వకుండా వైసిపి సర్కార్ నిలువునా ముంచేసిందని త్రాగునీరు రోడ్లు కరెంటు వీధిలైట్లు వంటి కనీస సదుపాయాలు కూడా కల్పించలేదని. తెలుగుదేశం ప్రభుత్వంలో నిర్మించిన తిట్కో ఇళ్లను వైకాపా ప్రభుత్వంలో పంచితే టిడిపికే లబ్ధి చేకూరుతుందని జగన్ తమ స్వార్థపూరిత రాజకీయ ఆలోచనతో టిట్కో లబ్ధిదారులను నిలువున ముంచారని ఆవేదన వ్యక్తం చేశారు. పేద మధ్యతరగతి కోసం కట్టిన తిక్కో ఇల్లు మాత్రం పాడై పనికిరాకుండా చింతల వ్యవస్థకు చేరుకున్నయని ఇప్పటికైనా ఈ ప్రభుత్వం చొరవ తీసుకొని పూర్తిచేసి బాధితులకు అప్పగించాలని డిమాండ్ చేశారు. దాదాపు 70 శాతం పనులు పూర్తయినప్పటికీ గడచిన ఐదు సంవత్సరాల కాలవ్యవధిలో వైకాపా ప్రభుత్వం కక్ష సాధింపు ధోరణి వల్ల లబ్ధిదారులు పూర్తిగా నష్టపోయారని ఇప్పటికైనా తెలుగుదేశం ప్రభుత్వం బాధితులను ఆదుకోవాలని అలాకాని పక్షంలో టిక్కో ఇళ్ల లబ్ధిదారులతో ఉద్యమ బాట పడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో లంబాడి హక్కుల జాతీయ అధ్యక్షులు మూడే శంకర్ నాయక్, గిరిజన సమాఖ్య నాయకులు రామాంజనేయులు దేవరాజ్ బాధితులు పాల్గొన్నారు.

# కొత్తపల్లిలో జూనియర్ కళాశాల మంజూరు చేయాలి



రాయల్ జర్నలిజం ( రాయచోటి ) జులై 27 : రాయచోటి పురపాలక పరిధి లోని కొత్తపల్లి ప్రాంతంలో కొత్త జూనియర్ కాలేజీ మంజూరు చేయాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పరిశ్రమలు, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, కమ్యూనికేషన్ మంత్రి నారా లోకేష్ బాబును రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి వినతి పత్రం లో కోరారు. రాయచోటి మున్సిపాలిటీ పరిధిలోని కొత్తపల్లిలో దాదాపు 25000 వేలమంది జనాభా ఉన్నారన్నారు. వారందరూ మైనారిటీలకు చెందిన ఆటో,బీడీ కార్మికులు, దినసరి కూలీలు నివాసం ఉంటు జీవనం సాగిస్తున్నారు. కొత్తపల్లిలో ఇప్పటికే 4 ఉర్దూ మీడియం పాఠశాలలు,ఆంగ్ల మాధ్యమం పాఠశాలలు ఉన్నప్పటికీ జూనియర్ కళాశాల మాత్రం చాలా దూరంలో ఉండడంతో పేద మైనారిటీ విద్యార్థులు పదో తరగతి వరకు చదువుకొని పై చదువులకు వెళ్లకుండా కూలీలుగా మారుతున్నారుని. కనుక ప్రభుత్వం చొరవ తీసుకుని జూనియర్ కాలేజీని మంజూరు చేస్తే మైనారిటీ పేద కుటుంబాలకు మేలు జరుగుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

# ఏపీఎండిసిలో బెరైటీస్ డిస్పాచ్ అమ్మకాలు, నిలిపివేత..!

### రోడ్డున పడ్డ వేల మంది కార్మికులు : కార్మికులను ఆదుకోవాలని సిఐటియు జిల్లా నాయకుల డిమాండ్.!!

రాయల్ జర్నలిజం (రైల్వే కోడూరు) జులై 27 : రైల్వే కోడూరు ఓబులవారిపల్లి మండలం ఏ పీ ఎం డి సి సంస్థ లో గత ప్రభుత్వం అవినీతికి పాల్పడిందని, గత రెండు నెలలుగా, నూతన ప్రభుత్వం ఏపీఎండిసి సంస్థ మంగంపేట బ్రాంచ్ నందు బెరైటీస్ డిస్పాచ్ అమ్మకాలు పూర్తిగా నిలిపివేశారని, దీనితో సంస్థ మీద ప్రత్యక్షంగాను, పరోక్షంగాను ఆధారపడి జీవిస్తున్న సుమారు 20 వేల మంది కార్మిక కుటుంబాలు, ఉపాధి లేక తినడానికి తిండి లేక ఆకలి కేకలతో అలమటిస్తున్నారని, అన్నమయ్య జిల్లా, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు పి శ్రీనివాసులు, జిల్లా అధ్యక్షులు, సిహెచ్ చంద్రశేఖర్, జిల్లా ప్రధాన కార్యదర్శి, ఏ రామంజులు, జిల్లా కోశాధికారి, హరి శర్మ, శనివారం కోడూరు సిఐటియు ఆఫీసులో విలేకరుల సమావేశంలో తీవ్రంగా ఆరోపించారు. ఇసుక, బెరైటీస్, సర్వే స్టోన్స్, బొగ్గు గనుల్లో, అవినీతి జరిగిందని ,ప్రభుత్వానికి తెలుసు, ఈ అవినీతి పైన విచారణ జరపాల్సిందే, అవినీతి పరులు ఎంతటి వారినైనా శిక్షించాల్సిందేనని అలాగే వారి ఆస్తులను జప్తు చేసి సంస్థకు ఇవ్వాలని అన్నారు. అయితే అవినీతి అని సొట్ట పెట్టి సుమారు రెండు నెలలుగా బెరైటీస్ అమ్మకాలు , డిస్పాచ్ మరియు కొనుగోలు ,నిలిపివేయడంతో,చిన్న, చిన్న , లారీలు ,టిప్పర్లు, మిషన్లు, ట్రాన్స్పోర్ట్ డ్రైవర్లు, ఓనర్లు, రెండు నెలల నుండి జీతాలు లేక పస్తులు ఉన్నారని, తెలిపారు. మిల్లు కార్మికులు,లోడింగ్, అన్లోడింగ్ కార్మికులు, మరియు బెరైటీస్ బ్రేకింగ్ చేసే వేల మంది కూలీలు పనులు లేక, జీవనోపాధి కోల్పోయారు అలాగే విదేశాలకు ఎక్స్పోర్ట్ నిలిపివేయడంతో, పారిశ్రామిక వేత్తలు వారి వ్యాపారాలు దెబ్బతింటాయని, ఇక్కడ బేరైటీస్ ఇవ్వకుంటే ఇతర దేశాల్లో ఉన్న సంస్థలతో ఒప్పందాలు కుదుర్చుకుంటారని, గతంలో ఏపీఎండీసీ ఎండి గా వచ్చిన శాలిని మిశ్రా గారు చేసిన తప్పిదం వలన, ఏ పిఎం డి సి సంస్థ కొట్లాది రూపాయలు నష్టం వచ్చి బేరైటీస్ రేటు పూర్తిగా పడిపోయి సంస్థ ఆర్థికంగా పెద్ద దెబ్బ తిందని, వారు గుర్తు చేశారు, ప్రస్తుతం అదే తప్పు ఇప్పుడు చేస్తున్నారని దీనివలన సంస్థకు నష్టం జరిగే ప్రమాదం ఉందని వారు ఆవేదన వ్యక్తం




చేశారు. సంస్థ నందు డిస్పాచ్ రవాణా నిలిపివేస్తే సంస్థ ఉద్యోగస్తులకు, కార్మికులకి, జీతాలు ఇచ్చుకునే పరిస్థితి లేదన్నారు. తక్షణం డిస్పాచ్ ప్రారంభించి 20 వేల కార్మిక కుటుంబాలను ఆదుకోవాలని వారు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు లేకుంటే ఇబ్బంది పడుతున్న కార్మికులను వారి కుటుంబాలను కలుపుకుని ఆందోళన చేస్తామని ప్రభుత్వాన్ని వారు హెచ్చరించారు.

రాయల్ జర్నలిజం ద్విభాషా దినపత్రిక ROYAL JOURNALISM

# అమెరికాతో ఆయుధ ఒప్పంద విషాదం



న్యూఢిల్లీ : అమెరికా భారత్‌ల మధ్య ఇటీవల జరిగిన ఒక రక్షణ ఒప్పందం భారతదేశ స్వావలంబన శక్తిని దెబ్బ కొడుతున్నది. 'స్ట్రైకర్ వీల్డ్ ఇన్ఫాంట్రీ కంబాట్ వెహికల్' (ఐసివి–ఎనిమిది చక్రాల సాయుధ వాహనం. యుద్ధ రంగానికి పదాతి దళాన్ని, మందుగుండు సామగ్రిని తరలించడానికి వాడతారు) అనే అమెరికన్ ఆయుధ శకటాలను పెద్ద సంఖ్యలో కొనుగోలు చేయడానికి ఉద్దేశించిన ఒప్పందం ఇది. భారత సైన్యంలో కొన్ని పాత ఆయుధ శకటాలు ఉన్నాయి. అవి రష్యావి. వాటి స్థానంలో, దేశీయంగానే కొత్తవి అభివృద్ధి చేయడానికి, ఉత్పత్తి చేయటానికి మన రక్షణ మంత్రిత్వ శాఖ, డిఆర్‌డిఓ లు జయప్రదంగా కృషి చేస్తున్నాయి. కానీ ఇటీవల జరిగిన భారత్ అమెరికా ఒప్పందం వల్ల వీటి దేశీయ ఉత్పత్తి అగమ్యగోచరంగా మారింది. నిజానికి, అమెరికా భారత్‌ల మధ్య ఉండే ఉన్నత సాంకేతిక ఒప్పందాల ప్రకారం కొత్త ఆయుధాల ఉత్పత్తిని రెండు దేశాలూ కలిసి చేయాలి. పరిశోధనలూ కలిసి చేయాలి. ఇదంతా పక్కకు పోయి, అమెరికా మిలిటరీ హార్ట్‌వేర్‌ను భారత్ కొనడంగా లేదా ఇండియాలో ఉత్పత్తి చేసి ఇండియాకే అమ్మడంగా ఇది తయారైంది. ఈ ఒప్పందాల కారణంగా అమెరికా హార్డ్‌వేర్ వాణిజ్యం బలపడి 22 బిలియన్ డాలర్లకు చేరింది. ఉన్నత సాంకేతిక పరిజ్ఞానాన్ని ఇండియాకు మార్పిడి చేస్తున్నట్టుగా, మాటవరసకు చెప్పుకుంటూ, పాత ఒప్పందాలను బేఖాతరు చేస్తూ, అమెరికా తన దగ్గర ఉన్న ఆయుధాలను అమ్ముకొంటున్నది. భారతదేశం ఇంతకు ముందు కూడా అమెరికా దగ్గర ఆయుధాలు కొనేది. కానీ ఆధునికీకరణకు అవసరమైనంత మేరకే అది ఉండేది. ఆ విధంగా అపాచీ ఎటాక్ హెలికాప్టర్లు, చినోక్ హెవీ లిఫ్ట్ హెలికాప్టర్లు, సముద్రాలలో వాడే పి8 యాంటీ సబ్‌మెరైన్ ఎయిర్ క్రాఫ్ట్‌లు లాంటివి చాలా తక్కువ సంఖ్యలో కొనుగోలు చేసేవారు. కానీ ఇప్పుడు పెద్ద సంఖ్యలో చేస్తున్న కొనుగోళ్ల వల్ల, వీటిని ఇక్కడే అసెంబుల్ చేయటం లేదా ఉత్పత్తి చేయడం జరుగుతోంది. దీంతో దేశీయ సాంకేతిక పరిజ్ఞానాన్ని అభివృద్ధి చేసి, ఉత్పత్తి చేసే ప్రక్రియలకు తలుపులు మూసుకున్నాయి.

### హైటెక్ ఒప్పందాలు

ఢిల్లీలో 2023 ఫిబ్రవరిలో జరిగిన ఇరు దేశాల జాతీయ భద్రతా సలహాదారుల సమావేశంలో స్ట్రైకర్ అమ్మకం ప్రస్తావనకు వచ్చింది. అంతకు ముందు సంవత్సరమే, భారత్ అమెరికాల 'క్రిటికల్ అండ్ ఎమర్జింగ్ టెక్నాలజీస్ ఇనీషియేటివ్' ప్రకటన ద్వారా ఇందుకు రంగం సిద్ధమైంది. 2023 నవంబర్లో జరిగిన ఇరు దేశాల రక్షణ విదేశాంగ మంత్రుల సమావేశం తర్వాత ఇచ్చిన ప్రకటనలో కూడా ఇది పొడసూపింది. అలాగే ఇరు దేశాల పారిశ్రామిక వర్గాలతో అమెరికా రక్షణ సలహాదారు ఆధ్వర్యంలో జరిపిన చర్చల తరువాత ఇటువంటి ప్రకటనే వెలువడింది. ఇదే పద్ధతులలో అనేక ఇతర ఒప్పందాలు కూడా జరిగాయి. ఉదాహరణకు, దేశీయ తేజ ఫైటర్ విమానం కోసం వాడిన ఎలక్ట్రిక్ జి ఈ 414 ఇంజిన్లు కానీ, త్వరలో రాబోయే, ఆయుధ సహిత ఆర్ క్యూ9 రిపర్లు, గార్డియన్ డ్రోన్లు లాంటి మిలటరీ కొనుగోళ్ళు కూడా ఇదే విధంగా జరిగాయి. ఈ అమ్మకాలు కొనుగోళ్ల వేడి చల్లారకుండా, ఈ 'బిగ్ టికెట్ డీల్స్' పదే పదే పతాక శీర్షికలకు ఎక్కుతూ వచ్చాయి. అమెరికా అవలంబించిన ఎత్తుగడల వల్ల ఈ ఒప్పందాల లోతుపాతుల్లోకి వెళ్లి, వివరాలను ఆలోచించుకునే సమయం, ఇతర అవకాశాలను బేరీజు వేసుకునే పరిస్థితి కూడా భారత్‌కు లేకుండా పోయింది. అమెరికా మీద ఆధారపడటం కొనసాగుతూ ఉండటంతో, డబ్బు లావాదేవీలు, సాంకేతిక బదిలీ అమెరికా తనకు బాగా అనుకూలంగా ఉండేట్టు మార్చుకోగలిగింది.

### స్ట్రైకర్ ఐసివి

స్ట్రైకర్ ఐసివి కి ప్రపంచంలో ఆయుధ శకటంగా గట్టి పేరే ఉన్నా, ఇది మరీ నవీనమైనదేమీ కాదు, సాంకేతికంగా ఉన్నతమైనదీ కాదు. ఇది అమెరికా, కెనడా స్పెయిన్, యూరోప్‌లో ఉండే అనేక ఆయుధ శకటాల కలయిక. వాటి కంటే కొంచెం మెరుగు. ఎనిమిది చక్రాలు ఉండి, ఇద్దరు ఆపరేటర్లతో సహా తొమ్మిది మంది సైనికులకు ఇందులో చోటు ఉంటుంది. 2001లో అమెరికన్ సైన్యంలో దీన్ని ప్రవేశ పెట్టారు. కానీ 2014లో దీని ఉత్పత్తిని ఆపి వేశారు. 4500 దాకా ఉన్న ఈ స్ట్రైకర్లను అమెరికన్ మిలిటరీ ఇరాక్, ఆఫ్ఘనిస్తాన్, సిరియా, ఉక్రెయిన్లలో వాడింది. సాఫీగా ఉండే పట్టణ ప్రాంతాలలో జరిగే యుద్ధాలకు ఇవి సరిపోతాయని, దుర్గమ ప్రాంతాలను తట్టుకోలేవని అంటారు. ఉక్రెయిన్ లో ఇవి భారీనష్టాలను, విమర్శలను చవిచూశాయి. ఇది 25 టన్నుల బరువుండే చక్రాల వాహనం. అయితే రష్యన్ వాహనం లాగా ఎగుడు దిగుళ్లనును తట్టుకోలేదు. ఇది నేల మీద, నీటి మీద నడవగలిగే ఉభయచరం కాదు. లడాక్, సిక్కిం లాంటి ఎత్తైన ప్రదేశాల్లో ఉండే పలుచటి వాతావరణాన్ని, తట్టుకోవాలంటే వీటి ఇంజన్లలో మార్పు చేయాల్సి ఉంటుంది. అధిక అశ్విక శక్తి ఉండే అడ్వాన్స్ యంత్రాలు అవసరమవుతాయి. సాధారణంగా ఉండే 350 అశ్విక శక్తి ఇంజను కాకుండా, 750 అశ్విక శక్తి ఉండే ఇంజన్‌కు మార్చాల్సి ఉంటుంది. అమెరికన్ ఇండియా సంయుక్త మిలటరీ విన్యాసాలు కొద్ది కాలం ముందు జరిగినప్పుడు, చినోక్ హెలికాప్టర్ల సహాయంతో, స్ట్రైకర్లను రవాణా చేశారు. అయితే ఇటువంటి విన్యాసాలకు అమెరికన్ సైన్యంలో మాత్రం అనుమతి లేదనే విషయం గమనించాలి. ఇటువంటి చాలా అంశాలను పరిగణన లోకి తీసుకోకుండా వివిధ రకాల 530 స్ట్రైకర్లను మన దేశం కొనుగోలు చేస్తున్నది. తొలి విడతలో 40 దాకా స్ట్రైకర్లను వెనువెంటనే తెచ్చుకుంటున్నారు. ఇక్కడి విభిన్న పరిస్థితులకు తట్టుకునేట్టుగా, అంతర్గత మార్పులు చేర్పులతో, మిగిలిన స్ట్రైకర్లను ఇక్కడే ఉత్పత్తి చేయాల్సి ఉంటుంది. దీనికి ఎంత ఖర్చవుతుంది? ఈ ఉత్పత్తిలో దేశీయంగా ఎక్కువ భాగస్వామ్యం ఎవరిది వుంటుంది? అనేది ఇంకా తెలియదు.

### స్వావలంబనకు ముప్పు

మన దేశంలోనే, ఆయుధ శకటాల సాంకేతిక పరిజ్ఞానం అభివృద్ధి చేసుకొని ఉత్పత్తి చేసే ప్రక్రియ. అనేక ఇబ్బందులను ఎదుర్కొంటూ కూడా, ముందుకు పోతున్నది. ఈ దశలో స్ట్రైకర్ డీల్ జరగడం, రిటైర్డ్ సైనిక అధికారులను, పరిశీలకులను విస్మయానికి గురి చేస్తున్నది. స్వావలంబనకు ఇది ఒక పెద్ద విఘాతంగా వారు భావిస్తున్నారు. కానీ యుద్ధ అవసరాలకు దీటుగా ఆయుధాలు కొనుగోలు చేయాల్సిన ఆవశ్యకత ఉందనే వాదన ఒకటి ఉంది. దాన్ని ఒప్పుకుంటే స్వావలంబన ఎప్పటికీ సాధ్యం కాదని, స్వావలంబన ప్రయత్నాలకు ఏదో ఒక అడ్డంకి ఎప్పుడూ ఉంటూనే ఉంటుందనీ గమనించాలి. అమెరికా హార్డ్‌వేర్ పట్ల మొగ్గు చూపే వాళ్ళు అధికార వర్గాల్లో కూడా ఎప్పుడూ ఉంటారు. ఒకవైపు తమ ఆయుధాలకు ఆర్డర్లు సంపాదించడం, మరొకవైపు తానే మన దేశంలో ఉత్పత్తికి దిగడం ద్వారా డిఫెన్స్ మార్కెట్‌ను అమెరికా కబళిస్తున్నది. దీనివల్ల దేశీయంగా ఉత్పత్తి జరగాలనే ప్రయత్నాలకు, ప్రేరణలకు, స్థానం లేకుండా పోతున్నది. ఒక దశాబ్దంగా మన రక్షణ శాఖ, పరిశోధనా సంస్థలు చేస్తున్న కృషిపై ఇదంతా తీవ్ర ప్రభావం చూపుతోంది. ఆనాడు, దేశం లోపలే ఈ ఆయుధాల శకటాల తయారీకి మద్దతుగా, రక్షణ శాఖ, డిఆర్‌డిఓ నిలబడ్డాయి. వారి మార్గదర్శకత్వంలో టాటా, మహీంద్రాలతో సంప్రదింపులు జరిగాయి. ఫలితంగా 18 నెలల్లోనే టాటా ఒక నమూనాను ఆవిష్కరించి, ఆశ్చర్య పరిచింది. 2014 డిఫెన్స్ ఎక్స్‌పో లో దీన్ని ప్రదర్శించింది. 2018లో, సైన్యానికున్న అదనపు అవసరాలకు అనుగుణంగా దీన్ని ఉభయచరంగా అభివృద్ధి చేశారు. మహీంద్ర గ్రూపు సహాయంతో మరింత, మెరుగైన నమూనా తయారు చేశారు. 2020 డిఫెన్స్ ఎక్స్‌పో లో దీన్ని ప్రదర్శించారు. అనేక ట్రైల్స్, క్షేత్ర స్థాయి పరీక్షల తర్వాత సైన్యంలోనూ, సిఆర్‌పిఎఫ్ లోను దీన్ని జయప్రదంగా ప్రవేశపెట్టారు. భవిష్యత్తులో ఇటువంటి ప్రయత్నాలు ఏమవుతాయి? దేశీయంగా తయారయ్యే మిలిటరీ ఉత్పత్తుల భవిష్యత్తు ఏమిటి? వందలాది, అమెరికా స్ట్రైకర్లు భారత సైన్యంలో, పెద్ద ఎత్తున ప్రవేశపెట్టబడిన తర్వాత, రక్షణ పరిశ్రమలో దేశీయంగా ఈ శకటాల అభివృద్ధి ముందుకు సాగుతుందని, ఉత్పత్తి జరుగుతుందని ఆశించలేము. ఈ ఒప్పందం తెచ్చిపెట్టిన విషాదం ఇదే.

# గూగుల్ నుంచి రూ.2 లక్షల కోట్ల ఆఫర్.. అయినా నో చెప్పిన స్టార్టప్.. కారణమిదే!

అమరావతి : గూగుల్ ప్రపంచ అగ్రగామి సంస్థ. ఈ కంపెనీలో ఉద్యోగం చేయాలని.. దీనితో టైఅప్ కావాలని చాలా మంది ఆశపడతారు.. కొందరైతే అదే తమ జీవిత లక్ష్యంగా పెట్టుకుంటారు. ఈ టెక్ దిగ్గజానికి ప్రపంచవ్యాప్తంగా ఉన్న క్రేజ్ అలాంటిది మరి. ఈ కంపెనీ నుంచి ఆఫర్ వస్తే.. ఎవరైనా ఎగిరి గంతేస్తారు. ఇక తమ దశ తిరిగిందని భావిస్తారు. గూగుల్‌తో జత కట్టే అవకాశం వస్తే.. ఏ కంపెనీ వదులుకోదు.. అందునా స్టార్టప్స్ సంగతి చెప్పక్కర్లేదు. కళ్లు మూసుకుని గూగుల్ ఆఫర్‌ని ఓకే చేస్తాయి. అంత ?క్రేజ్ ఈ కంపెనీకి. కానీ తాజాగా ఇందుకు భిన్నమైన సంఘటన ఒకటి చోటు చేసుకుంది. గూగుల్ ఇచ్చిన ఆఫర్‌ని ఓ స్టార్టప్ కాదనుకుంది. అది కూడా 2 లక్షల కోట్ల రూపాయల ఆఫర్‌ని. ఇంతకు ఆ స్టార్టప్ కంపెనీ ఏది.. గూగుల్ ఆఫర్‌ని ఎందుకు వదిలేసుకుంది అంటే. ప్రపంచ అగ్రగామి కంపెనీ అయిన గూగుల్ మాతృ సంస్థ ఆల్ఫాబెట్.. విజ్ అనే సైబర్ సెక్యూరిటీ స్టార్టప్‌ని కొనుగోలు చేయడానికి ఆసక్తి చూపింది. ఇందుకోసం భారీ మొత్తాన్ని.. ఏకంగా 23 బిలియన్ డాలర్లు ఇండియన్ కరెన్సీలో చెప్పాలంటే.. 2 లక్షల కోట్ల రూపాయలను ఆఫర్ చేసింది. గూగుల్ నుంచి ఆఫర్ అంటేనే ఎవరైనా ఎగిరి గంతేస్తారు. అది ఇంత భారీ మొత్తంలో అంటే కళ్లు మూసుకుని ఓకే చెప్తారు. కానీ సదరు విజ్ కంపెనీ మాత్రం షాకింగ్ నిర్ణయం తీసుకుంది. గూగుల్ భారీ ఆఫర్‌ని కాదనుకుంది. అందుకు గల కారణాలను వివరిస్తూ.. విజ్ సహ వ్యవస్థాపకుడు అసాఫ్ రాపాపోర్ట్ తన సిబ్బందికి పంపిన అంతర్గత మెమోలో వెల్లడించినట్లు సీఎన్‌బీసీ తన నివేదికలో పేర్కొంది. తమ కంపెనీ నిర్దేశించుకున్న లక్ష్యాలను సాధించడమే ఇప్పుడు తమ ముందున్న ప్రధాన ధ్యేయమని.. గూగుల్ ఆఫర్ నో చెప్పడం కష్టమే కానీ.. తాము నిర్దేశించుకున్న లక్ష్యాలను సాధించడమే తమకు అత్యంత ప్రధానమని ఉద్యోగులకు పంపిన




మెమోలో వెల్లడించినట్లు తెలిసింది. విజ్ కంపెనీ ఐపీఓకు వెళ్లేందుకు ఆసక్తిగా ఉందని.. అలానే వార్షిక రికరింగ్ రెవెన్యూలో 1 బిలియన్ డాలర్లు సాధించడమే కంపెనీ ముందున్న లక్ష్యమని.. ఇప్పుడు తమ దృష్టంతా దీని మీదే ఉందని అసాఫ్ రాసుకొచ్చినట్లు తెలుస్తోంది. అయితే ఈ డీల్ గురించి ఇటు విజ్ కానీ.. అటు గూగుల్ కానీ ఎలాంటి ప్రకటన చేయలేదు. ఒకవేళ విజ్ కంపెనీ గూగుల్ ఆఫర్‌ని అంగీకరించి ఉంటే.. గూగుల్ అతిపెద్ద కొనుగోళ్లలో ఒకటి అయి ఉండేది.

### విజ్‌పై గూగుల్‌కి ఎందుకంత ఆసక్తంటే..

గత కొన్నాళ్లుగా క్లౌడ్ బేస్డ్ సైబర్ సెక్యూరిటీ సొల్యూషన్స్‌లో విజ్ అగ్రగామిగా నిలుస్తోంది. ముందుగా దీన్ని ఇజ్రాయేల్‌లో స్థాపించారు. ప్రస్తుతం ఇది న్యూయార్క్ నుంచి తన కార్యకలాపాలు నిర్వమిస్తోంది. ఇక ఫార్చ్యూన్ 100 కంపెనీల్లో.. 40 శాతం కంపెనీలు విజ్‌కు క్లయింట్‌లుగా ఉన్నాయి. ఇందులో దాదాపు 900 మంది ఉద్యోగులు పని చేస్తున్నారు. మైక్రోసాఫ్ట్, అమెజాన్ దీనిలో భాగస్వాములుగా ఉన్నాయి.

# ఏపీకి 2 పారిశ్రామిక నగరాలు

న్యూఢిల్లీ : ఏపీలో రెండు కొత్త పారిశ్రామిక నగరాలను ఏర్పాటు చేయనున్నట్టు కేంద్ర పరిశ్రమల ప్రోత్సాహకం, అంతర్గత వాణిజ్య విభాగం(డీపీఐఐటీ) కార్యదర్శి రాజేశ్‌కుమార్ సింగ్ వెల్లడించారు. ఏపీలో రెండు, బిహార్‌లో ఒకటి చొప్పున మొత్తం 12 అందుబాటులోకి రానున్నట్టు తెలిపారు. స్వదేశీ ఉత్పత్తులకు భారీ ఊతమిచ్చేలా ఇవి దోహదపడనున్నాయని వివరించారు. ఇప్పటికే యూపీలోని నోయిడా, గుజరాత్‌లోని ధోలెరాలో ఏర్పాటు చేస్తున్న నగరాల మాదిరిగానే కొత్తవి ఏర్పాటు చేయనున్నట్టు తెలిపారు. కొత్తగా ప్రకటించిన 12 నగరాల్లో ఇప్పటికే 8 చోట్ల నిర్మాణం, మౌలిక సదుపాయాల కల్పన వంటివి జరుగుతున్నాయని పేర్కొన్నారు. ధోరెలా(గుజరాత్), ఔరిక్(మహారాష్ట్ర), విక్రమ్ ఉద్యోగ్‌పురి(మధ్యప్రదేశ్), కృష్ణపట్నం(ఏపీ)లో భారీ మౌలిక సదుపాయాలను కల్పించామని, పరిశ్రమలకు భూముల కేటాయింపు కూడా జరుగుతోందని రాజేశ్‌కుమార్ వివరించారు. ప్రస్తుతం బడ్జెట్‌లో ప్రకటించిన 12 నగరాలు, ఇప్పటికే అభివృద్ధి చెందిన 8 నగరాలతో కలిపి మొత్తంగా దేశంలో 20 నూతన పారిశ్రామిక నగరాలు అందుబాటులోకి రానున్నట్టు చెప్పారు.


# రాష్ట్ర డిజిపి ద్వారకా తిరుమలరావును ఫారూఖ్ షిబ్లి



రాయల్ జర్నలిజం ( విజయవాడ ) జూలై 27 : రాష్ట్ర డిజిపి ద్వారకా తిరుమలరావును మంగళగిరిలోని పోలీసు ప్రధాన కార్యాలయంలో మైనారిటీ హక్కుల పరిరక్షణ సమితి వ్యవస్థాపక అధ్యక్షులు ఫారూఖ్ షిబ్లి మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా డిజిపిని దుశ్శాలువతో సన్మానించి, జ్ఞాపికను బహూకరించారు. అనంతరం సమితి అధ్యక్షులు ఫారూఖ్ షిబ్లి, డిజిపితో రాష్ట్రంలో యస్టీ, యస్సీ, బిసీ, మైనారిటీలపై ఎటువంటి దాడులు జరగకుండా రాష్ట్రంలో శాంతి భద్రతలను కాపాడే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. గతంలో జగన్ ప్రభుత్వ హయాంలో యస్సీ, యస్టీ, బీసీ, మైనార్టీలపై విపరీతమైన దాడులు జరిగాయని, అధికారాన్ని అడ్డుపెట్టుకుని కొన్ని దాడులకు సంబంధించి కేసులు కూడా నమోదు చేయకుండా వైసిపి నాయకులు తమ వితండవాదాన్ని ప్రజలపై రుద్దాయని గుర్తు చేశారు. ఇదే క్రమంలో నేడు కొత్త ప్రభుత్వం ఏర్పడిన తర్వాత కూడా కులమతాలను అడ్డుపెట్టుకుని వైసిపి మత రాజకీయాలతో రాష్ట్రంలో అశాంతి వాతావరణం సృష్టించాలని భావిస్తోందని, ఇందుకు పోలీసు శాఖ తగు చర్యలు తీసుకోవాలని, అలాగే సోషల్ మీడియా వేదికగా మతవిద్వేషాలకు పాల్పడేవారిపై నిఘా ఉంచి, మత విద్వేషాలు రెచ్చగొట్టే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని ఫారూఖ్ షిబ్లి డిమాండ్ చేశారు. అందుకు డిజిపి ద్వారకా తిరుమలరావు ఖచ్చితంగా శాంతి భద్రతల విషయంలో కఠిన చర్యలు తీసుకుంటామని, సమితి సహకారం కూడా పోలీసు శాఖకు అవసరమని డిజిపి సూచించారు. ఈ కార్యక్రమంలో ఫారూఖ్ షిబ్లితో పాటు, టిడిపి నాయకులు వాహిద్, సమితి సభ్యులు మౌలానా హుస్సేన్ సాబ్, ఇఫ్తేఖార్ అహ్మద్, అబ్దుల్ గఫూర్, అన్వర్ పాల్గొన్నారు.

# అంగారకుడిపై జీవం ఉన్నట్లు ఆధారాలు లభించాయిబీ నాసా

వాషింగ్టన్ , జూన్ 26– అంగారకుడిపై గ్రహాంతరవాసులెవరూ కనిపించనప్పటికీ.. కోట్లాది సంవత్సరాల క్రితం అంగారకుడిపై జీవం ఉన్నట్లు ఆధారాలు లభించినట్లు నాసా ప్రకటించింది. అంగారక గ్రహాన్ని అన్వేషించడానికి నాసా యొక్క కొనసాగుతున్న మిషన్‌లో భాగమైన నాసా యొక్క పట్టుదల రోవర్, మార్స్ యొక్క నివాస స్థలం గురించి ముఖ్యమైన ఆధారాలను కలిగి ఉన్న స్పాట్–ఆకారపు రాయిని కనుగొంది. పట్టుదల రోవర్ అంగారక గ్రహంపై ఒక రహస్యమైన శిలని వెల్లడించింది. గ్రాండ్ కాన్యన్ జలపాతం తర్వాత, బాణం ఆకారపు రాతితో చెయావా జలపాతానికి మారుపేరు వచ్చింది. పురాతన నెరెత్వా లోయల బేసిన్ యొక్క ఉత్తర అంచున ఉన్న అసాధారణమైన అన్వేషణ, దీర్ఘకాలంగా కోల్పోయిన మార్టిన్ జలమార్గంలో వృద్ధి చెందుతున్న సూక్ష్మజీవుల జీవిత చరిత్రను సూచించే సేంద్రీయ సమ్మేళనాలను కలిగి ఉంది. నెరెత్వా వల్లిస్, పావు–మైలు వెడల్పు మరియు జెజెరో క్రేటర్ నిరంతర నీటి ప్రవాహం ద్వారా యుగాల క్రితం చెక్కబడింది, రెడ్ ప్లానెట్ యొక్క గతం గురించి మన అవగాహనను పునర్నిర్వచించగల ఒక ఆవిష్కరణను అందించింది. 3.2 అడుగుల నుండి 2 అడుగుల వరకు కొలిచే, చెయావా జలపాతం ఇతర ఎర్రటి మార్టిన్ రాళ్ల నుండి దాని విలక్షణమైన చిరుతపులి లాంటి



తెలుపు మరియు నల్ల మచ్చల ద్వారా వేరుగా ఉంటుంది. "ఆసక్తికరమైన శాస్త్రీయ నమూనాల సంభావ్యత ఉన్న ప్రాంతాలకు వెళుతుందని నిర్ధారించుకోవడానికి పట్టుదల కోసం మేము ఒక మార్గాన్ని రూపొందించాము" అని వాషింగ్టన్‌లోని నాసా ప్రధాన కార్యాలయంలో సైన్స్ మిషన్ డైరెక్టరేట్ అసోసియేట్ అడ్మినిస్ట్రేటర్ నికోలా ఫాక్స్ అన్నారు. నెరెత్వా వ్యాలీ గుండా ఈ పర్యటన ఫలితంగా మనం ఇంతకు ముందెన్నడూ చూడనిది కనుగొనబడింది, ఇది పురాతన సూక్ష్మజీవుల జీవిత సంకేతాల కోసం వేటాడే లక్ష్యంతో మా శాస్త్రవేత్తలు చాలా అధ్యయనం చేయడంలో సహాయపడుతుంది.

# పాఠశాలల్లో సీబీఎస్ఈ, టోఫెల్ అమలుపై మంత్రి లోకేశ్ కీలక ప్రకటన



అమరావతి : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని పాఠశాలల్లో గత ప్రభుత్వం తీసుకువచ్చిన సీబీఎస్ఈ, టోఫెల్ అమలుపై ఏపీ సర్కార్ కీలక ప్రకటన చేసింది. సీబీఎస్ఈ, టోఫెల్ మంచి చెడులపై లోతుగా అధ్యయనం చేసి, వచ్చే విద్యాసంవత్సరం ప్రారంభానికి ముందే తమ నిర్ణయం ప్రకటిస్తామని మంత్రి లోకేశ్ తెలిపారు. గత ప్రభుత్వం సీబీఎస్ఈ, టోఫెల్ విధానాలను హడావుడిగా తెచ్చి అమలు చేసిందని, అందుకు విద్యార్థులు, ఉపాధ్యాయులు సన్నద్ధంగా లేరని ఆయన గురువారం విలేకరులతో తెలిపారు. ఈ నేపథ్యంలో వాటి అమలుకు సంబంధించి మంచి చెడులపై అధ్యయనం చేశాకే ఓ నిర్ణయానికి వస్తామని ఆయన తెలిపారు. అనంతరం తల్లికి వందనం పథకం గురించి మాట్లాడుతూ.. అర్హులైన అందరికీ తల్లికి వందనం పథకం వర్తించేలా మార్గదర్శకాలు రూపొందిస్తున్నామని స్పష్టం చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న ప్రతి విద్యార్థికి ఈ పథకం కింద లబ్ధి చేకూరుస్తామని పేర్కొన్నారు. రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో ప్రవేశాలు తగ్గుతున్నందున అడ్మిషన్లు పెంచడం, నాణ్యమైన విద్య అందించడంపై వివిధ రాష్ట్రాల్లో అమలవుతున్న విధివిధానాలను పరిశీలిస్తామని మంత్రి లోకేష్ చెప్పుకొచ్చారు.

### ఏపీ సర్కార్ కీలక ప్రకటన.. పీజీ వైద్యవిద్యలో ఇన్‌సర్వీస్ కోటా సీట్ల తగ్గింపు

నీట్ పీజీ ద్వారా ఇన్‌సర్వీస్ కోటాలో కేటాయించే సీట్ల సంఖ్య తగ్గిస్తూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం గురువారం (జులై 25) ఉత్తర్వులు జారీ చేసింది. జనరల్ మెడిసిన్, జనరల్ సర్జరీ, గైనకాలజీ, పీడియాట్రిక్స్ అనస్థీషియా, ఎమర్జెన్సీ మెడిసిన్ స్పెషాలిటీల్లో 15 శాతం, నాన్–క్లినికల్ కేటగిరీ విభాగాల్లో 30 శాతం సీట్లను మాత్రమే భర్తీ చేస్తామని ఉత్తర్వుల్లో ప్రభుత్వం పేర్కొంది. ఈ ఉత్తర్వులను 2024–25 విద్యా సంవత్సరంలో అమలుచేస్తామని వివరించింది. 2025–26 విద్యా సంవత్సరం నుంచి స్పెషాలిటీల వారీగా భర్తీ చేసే సీట్ల సంఖ్యకు సంబంధించిన వివరాలను ప్రకటిస్తామని ఉత్తర్వుల్లో తెలిపింది. క్లినికల్ విభాగంలో 15 శాతం, నాన్–క్లినికల్ విభాగంలో 30 శాతం మించకుండా సీట్ల కేటాయింపు ఉంటుందని పేర్కొంది. అలాగే పీజీ పూర్తిచేసిన అభ్యర్థులు పదేళ్లపాటు విధిగా ప్రభుత్వ సర్వీసులో పనిచేయాల్సి ఉంటుందని తెలిపింది. ఒప్పందంలో పేర్కొన్న ప్రకారంగా వ్యవహరించని వైద్యుల అర్హత సర్టిఫికెట్లను రద్దు చేసే అధికారం యూనివర్సిటీకి ఉంటుందని, అంతేకాకుండా అటువంటి వారికి రూ.50 లక్షల వరకు జరిమానా కూడా విధిస్తామని హెచ్చరించింది.

# ఏపీ విద్యార్థులకు శుభవార్త.. టెట్‌లో ఉచిత శిక్షణ !

అమరావతి : ఏపీలోని విద్యార్థులకు బిగ్ అలర్ట్. ఏపీలో ఉన్న మైనార్టీ విద్యార్థులకు టెట్ లో ఉచిత శిక్షణ అందించేందుకు ముందుకు వచ్చింది చంద్రబాబు నాయుడు సర్కార్. ఈ మేరకు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర మైనారిటీ సంక్షేమ, న్యాయశాఖ మంత్రి వర్యులు ఎన్ఎండి ఫరూక్ కీలక ప్రకటన చేయడం జరిగింది. తాజాగా రివ్యూ సమావేశం నిర్వహించిన మైనారిటీ సంక్షేమ, న్యాయశాఖ మంత్రి వర్యులు ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ%ొ% ఏపీలో ఉన్న మైనార్టీ విద్యార్థులకు టెట్ లో ఉచిత శిక్షణ అందిస్తామని వెల్లడించారు. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా 19 శిక్షణ కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. జగన్ ప్రభుత్వంలో మైనార్టీ విద్యార్థులకు తీవ్ర అన్యాయం జరిగిందని ఆగ్రహించారు. వైసిపి ప్రభుత్వంలో అన్ని వర్గాలు అధోగతి అంటూ విమర్శలు చేశారు



మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్. చంద్రబాబు పాలనలో అందరికీ మేలు జరుగుతుందని వివరించారు. ఆగస్ట్ 1వ తేదీ నుంచి సెప్టెంబర్ 25వ తేదీ వరకు టెట్ లో ఉచిత శిక్షణ అందిస్తామన్నారు.

రాయల్ జర్నలిజం
ద్విభాషా దినపత్రిక ROYAL JOURNALISM

# ఆసుపత్రి వద్ద ఆందోళన.. ఫ్యామిలీ ప్లానింగ్ వికటించి వివాహిత మృతి..



అమరావతి : వైద్యం వికటించి బండి సంధ్య అనే మహిళ మృతి చెందిన ఘటన నాచారం రాఘవేంద్ర నగర్ లోని శివ నర్సింగ్ హెూమ్ లో చోటుచేసుకుంది. దీంతో ఆగ్రహించిన కుటుంబ సభ్యులు హాస్పిటల్ వద్ద ఆందోళన చేపట్టారు.మల్లాపూర్ కి చెందిన బండి సంధ్య కి ఇద్దరు పిల్లలు, భర్త ప్రైవేట్ ఉద్యోగి. కాగా సంధ్యకు ఇద్దరు పిల్లలు ఉండటంతో ఫ్యామిలీ ప్లానింగ్ చేసుకోవాలని నిర్ణయించుకుంది. దీంతో 25 రోజుల క్రితం శివ నర్సింగ్ హెూమ్ హాస్పిటల్ కు వచ్చింది. ఫ్యామిలీ ప్లానింగ్ చేసుకోవాలని చెప్పండంతో ఆసుపత్రి డాక్టర్ ఆపరేషన్ చేసి ఇంటికి పంపాడు. అయితే అప్పటి నుంచి సంధ్యకు కడుపులో నొప్పి రావడం, ఆరోగ్యం సరిగా లేకపోవడం జరగడంతో కుటుంబ సభ్యులు కిమ్స్ ఆసుపత్రికి తీసుకుని వెళ్లారు. సంధ్యను పరీక్షించిన వైద్యులు ఆమె పరిస్థితి విషమంగా ఉందని స్కానింగ్ చేసి ఆశ్చర్యపోయారు. ఇక్కడి రాక ముందు వేరే ఆసుపత్రికి వెళ్లారా అని ప్రశ్నించగా సంధ్య అవును ఫ్యామిలీ ప్లానింగ్ కోసం శివ నర్సింగ్ హెూమ్ కు వెళ్లి నట్లు తెలిపింది. దీంతో కిమ్స్ ఆసుపత్రి సిబ్బంది ఆమెకు కడుపులో పేగు కి ఇన్ఫెక్షన్ వచ్చింది అని తెలిపారు. సంధ్య బతకడం చాలా కష్టమని తెలిపారు. అయితే అయినా వైద్యం అందిస్తామని తెలిపారు. వైద్యం చేసిన కడుపులో పేగు కి ఇన్ఫెక్షన్ కారణంగా సంధ్య మృతి చెందింది. దీంతో ఫ్యామిలీ ప్లానింగ్ ఆపరేషన్ సరిగా చేయలేదని కుటుంబసభ్యులు మండిపడ్డారు. ఇద్దరు పిల్లలు అనాధలు అయ్యారని ఆగ్రహం వ్యక్తం చేశారు. శివ నర్సింగ్ హెూమ్ డాక్టర్స్ నిర్లక్ష్యం వలనే సంధ్య మృతి చెందిందని బంధువులు ఆరోపించారు. డాక్టర్స్ పై తగు చర్యలు తీసుకోవాలి అని బంధువుల డిమాండ్, హాస్పిటల్ వద్ద బంధువుల ఆందోళన చేపట్టారు. న్యాయం జరిగేంత వరకు మృత దేహాన్ని కదిలించేది లేదని డిమాండ్ చేశారు. ఇద్దరు పిల్లలు ఉన్నారని ఫ్యామిలీ ప్లానింగ్ కు వస్తే పరలోకానికి పంపారని కుటుంబ సభ్యులు రోదించారు.

# జగన్ కాంగ్రెస్‌కు దగ్గరైతే షర్మిల దారెటు ? అన్నతో రాజీపడతారా ?



అమరావతి : వైఎస్ఆర్సీపీ అధినేత జగన్ వేస్తున్న రాజకీయ అడుగులు ఏపీలో ఆయన సోదరి షర్మిలకు షాక్ ఇస్తున్నాయి. కాంగ్రెస్ పార్టీకి మంచి భవిష్యత్ ఉందని..కాంగ్రెస్ పార్టీని బలపరిస్తే.. ఆటోమేటిక్ గా వైసీపీ బలహీనపడుతుందని షర్మిల అంచనా వేసుకున్నారు. ఎన్నికల తర్వాత కాంగ్రెస్ హైకమాండ్ పెద్దలు షర్మిలను ఢిల్లీకి పిలిచి మాట్లాడారు. ఆ సమయంలో జగన్ కాంగ్రెస్ దగ్గర అయితే ఏం చేద్దామని ప్రశ్నించినట్లుగా అప్పట్లో ప్రచారం జరిగింది. జగన్ మళ్లీ ఇండీ కూటమిలో చేరినా... కాంగ్రెస్ కు దగ్గరైనా షర్మిలకే ప్రాధాన్యమిస్తామని చెప్పి పంపించారని అనుకున్నారు. అందుకే షర్మిల ఢిల్లీ నుంచి వచ్చిన తర్వాత కాంగ్రెస్ సముద్రమని పిల్ల కాలువలన్నీ కాంగ్రెస్ లో చేరాల్సిందేనని ప్రకటించారు. ఎప్పటికైనా జగన్ కాంగ్రెస్ పంచన చేరాల్సిందేనని ఆమె అప్పట్లోనే తేల్చారు. కానీ ఇంత వేగంగా పరిణామాలు ఉంటాయని షర్మిల కూడా ఊహించి ఉండరు.

**కాంగ్రెస్ బలపడితే వైసీపీకే నష్టం**

కాంగ్రెస్ ఎంత బలపడితే అంత నష్టం వైసీపీకే. కాంగ్రెస్ దగ్గరవుతున్న సంకేతాలను జగన్ పంపడం వెనుక ఇదే సీక్రెట్ ఉందనుకుంటున్నారు. తాను కాంగ్రెస్ నీడలోనే ఉన్నానన్న సంకేతాలను ఢిల్లీ ధర్నా ద్వారా ప్రజలకు పంపారు. ఓ వైపు ఏపీ పీసీసీ చీఫ్ షర్మిల జగన్ వైఎస్ జీవితాంతం వ్యతిరేకించిన బీజేపీకి అండగా ఉంటున్నారని ముస్లిం, దళితులను మోసం చేస్తున్నారని నేరుగా విమర్శలు గుప్పిస్తున్నారు గత ఎన్నికల్లో వైఎస్ఆర్సీపీ ఓటు బ్యాంక్ కొంత షర్మిలకు వెళ్లింది. ముఖ్యంగా రాయలసీమలో అంత ఘోరంగా ఓడిపోవడానికి కాంగ్రెస్ కూడా ఓ కారణం. వచ్చే రోజుల్లో షర్మిల మరింత దూకుడుగా రాజకీయం చేసి ఓటు బ్యాంక్ పెంచుకునే ప్రయత్నాల్లో ఉంది.షర్మిల ఎంత బలపడితే వైసీపీ అంత బలహీనపడుతుంది. వచ్చే ఎన్నికల నాటికి ఏపీ కాంగ్రెస్ పది శాతం ఓట్లు తెచ్చుకుంటే జగన్ ఓటు బ్యాంక్ ముప్పై శాతానికి పడిపోతుంది. అప్పుడు ఇప్పుడు వచ్చినన్ని సీట్లు కూడా రాకపోవచ్చు.జగన్ ఢిల్లీ ధర్నాను హడావుడిగా ప్రకటించడం దానికి ఇండీ కూటమి నేతలంతా పోలోమంటూ రావడం వెనుక ఓ ప్రణాళిక ఉందని ఎవరికైనా అర్థమవుతుంది. ఈ పరిణామాలు ఇప్పుడు షర్మిలకు ఇబ్బందే. ఆమె జగన్ పై విమర్శలు కొనసాగించవచ్చు. కానీ జగన్ దగ్గరవుతున్నారు కాబట్టి షర్మిలను ప్రోత్సహించాలా లేదా అన్నదానిపై కాంగ్రెస్ హైకమాండే నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుంది. జగన్ చాలా వేగంగా నిర్ణయం తీసుకున్నట్లుగా కనిపిస్తోంది. ఇప్పుడు షర్మిల ప్లాన్ బీ ఆలోచించుకోవాల్సి ఉంది. కాంగ్రెస్ ను బతికించాలని షర్మిల ఆ పార్టీలో చేరలేదు. రాజకీయ అనివార్యతల కారణంగానే చేరారు. రాజకీయంగా తాను సస్టెయిన్ కావాలంటే కాంగ్రెస్ అండ ఉండాల్సిందేనకున్నారు. ఆమె రాజకీయాలపై దూకుడుగా ఉండటానికి కారణం జగనే. ఇప్పుడు ఆ జగనే మరోసారి ఆమెను నిర్వీర్యం చేయడానికి ప్లాన్ చేసుకుంటున్నారని అనుకోవచ్చు. కాంగ్రెస్ కు తాను దగ్గరవ్వాలంటే... షర్మిలకు రాజకీయ భవిష్యత్ లేకుండా చేయాలన్నది జగన్ రెడ్డి మొదటి షరతుగా ఉంటుంది. ఎందుకంటే ఏపీలో వైసీపీ ఓటు బ్యాంకుకు షర్మిలనే ప్రధాన ముప్పు. ఈ విషయం గ్రహించనంత అమాయక రాజకీయ నాయకురాలు షర్మిల కాదనుకోవచ్చు. అందుకే జగన్ ఢిల్లీకి వెళ్లక ముందే ఇద్దరు వైసీపీ కార్యకర్తల మధ్య జరిగిన హత్య కేసు పేరుతో డిల్లీలో ధర్నా చేయడానికి వెళ్లారని ఆరోపించారు. అయితే ఇండీ కూటమితో ఆయన ముందే ఒప్పందం చేసుకున్నారని కాస్త ఆలస్యంగా గ్రహించారుని అంటున్నారు. ఇప్పుడు షర్మిల మరోసారి క్రాస్ రోడ్ లో నిలబడినట్లయింది. ఆమె తీసుకునే నిర్ణయం కీలకం కానుంది. చెల్లితో రాజీ చేసుకోవడానికి జగన్ రెడీ అయితే.. ఆ ఫార్ములా షర్మిలకు ఓకే అయితే సమస్య ఉండదు. కానీ షర్మిల రాజకీయంగా ఎదగాలి అనుకుంటే.. ప్లాన్ బీని అమలు చేసుకునే అవకాశం ఉంది.

# ఏపీలో ఇక ఎన్టీఆర్ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్... !



అమరావతి : ఆంధ్రప్రదేశ్లో మూడు ఎయిర్ పోర్టులకు పేర్లు మార్చాలని రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపింది. ఈ క్రమంలోనే విజయవాడ సమీపంలో ఉన్న గన్నవరం ఎయిర్పోర్ట్ కు ఎన్టీఆర్ పేరు పెట్టాలని రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి ప్రతిపాదనలు పంపింది. ఇప్పటివరకు ఈ ఎయిర్ పోర్టును గన్నవరం ఎయిర్ పోర్ట్ గానే పిలుస్తూ వస్తున్నారు. ఇక గన్నవరం ఎయిర్ పోర్ట్ కు అంతర్జాతీయ హెూదా వచ్చిన వెంటనే దీనికి ఎన్టీఆర్ ఎయిర్ పోర్టు అని పేరు పెట్టాలని రాష్ట్ర ప్రభుత్వం పంపిన ప్రతిపాదనలో పేర్కొంది. ఈ మేరకు కేంద్ర విమానాయన శాఖ సహాయ మంత్రి పార్లమెంటుకు ఈ విషయాన్ని తెలిపారు. దేశం మొత్తం మీద 22 ఎయిర్పోర్టులను పేర్లు మార్చాలని ఆయా రాష్ట్ర ప్రభుత్వాల నుంచి ప్రతిపాదనలు వచ్చిన విషయాన్ని కూడా ఆయన పార్లమెంటుకు స్పష్టం చేశారు. ఇక ఆంధ్రప్రదేశ్లో గన్నవరం కు ఎన్టీఆర్ ఇంటర్నేషనల్ ఎయిర్పోర్ట్ .. అలాగే కర్నూలు ఎయిర్పోర్ట్ కు ప్రముఖ స్వాతంత్ర సమరయోధుడు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి పేరు పెట్టాలని ఏపీ ప్రభుత్వం తెలిపింది. ఇక తిరుపతి ఎయిర్పోర్ట్‌ను ఇప్పటివరకు రేణిగుంట ఎయిర్ పోర్టుగా పిలుస్తూ వస్తున్నారు. ఇకపై దీనిని శ్రీ వెంకటేశ్వర ఎయిర్ పోర్టుగా పేరు మార్చాలని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదన పంపింది. ఇక ఉమ్మడి ప్రభుత్వంలో హైదరాబాద్ ఎయిర్ పోర్ట్ కు ఎన్టీఆర్ ఎయిర్ పోర్ట్ అన్న పేరు ఉండేది. అయితే వైయస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక ఆ పేరు మార్చి రాజీవ్ గాంధీ ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్టు అని పెట్టారు. ఇప్పటికీ అదే పేరు అక్కడ కంటిన్యూ అవుతోంది.

# 'గరీబ్‌రథ్'లో కొత్త ప్రయాణ అనుభూతి..!



అమరావతి : విశాఖ-సికింద్రాబాద్-విశాఖ మధ్య నడిచే గరీబ్‌రథ్ ఎక్స్‌ప్రెస్‌కు కొత్త రూపురేఖలు వచ్చాయి. ఇటీవల ఈ రైలు ఐసీఎఫ్(ఇంటిగ్రల్ కోచ్ ఫ్యాక్టరీ) నుంచి ఎల్‌హెచ్‌బీ (లింక్ హాఫ్‌మన్ బుష్)కి మారింది. ఎల్‌హెచ్‌బీ బోగీల్లో ఆధునిక సదుపాయాలతో పాటు రెండు సైడ్ బెర్తులు మాత్రమే ఉండటంతో ప్రయాణికులకు కొంత ఉపశమనం కలిగినట్లయింది. గతంలో మూడు సైడ్ బెర్త్‌లు ఉండేవి. మధ్యతరగతి ప్రయాణికులకు దృష్టిలో ఉంచుకొని ఎకానమీ బోగీలను అందుబాటులోకి తీసుకొచ్చారు. ఒక్కో బోగీకి 80 సీట్ల చొప్పున మొత్తం 18 బోగీలకు కలిపి 1440 సీట్లు ఉండటం విశేషం. పాత గరీబ్‌రథ్ కంటే కొత్తదాంట్లో ప్రయాణికులకు అదనంగా 100 సీట్లు అందుబాటులోకి వచ్చాయి.

# భేటీని బైకాట్ చేసిన ఇండియా కూటమి సీఎంలు

న్యూఢిల్లీ : రాష్ట్రపతి భవన్‌లోని కల్చరల్ సెంటర్‌లో నీతి ఆయోగ్ సమావేశం కొనసాగుతోంది. ప్రధాని నరేంద్ర మోడీ అధ్యక్షతన తొమ్మిదో గవర్నింగ్ కౌన్సిల్ సమావేశం జరుగుతోంది. పలు రాష్ట్రాల సీఎంలు, కేంద్రపాలిత ప్రాంతాల లెఫ్టినెంట్ గవర్నర్లు, కేంద్రమంత్రులు, నీతి ఆయోగ్ వైస్ ఛైర్మన్, సభ్యులు ప్రత్యేక ఆహ్వానితులు ఈ భేటీలో పాల్గొన్నారు. వికసిత్ భారత్-2047 ఎజెండాగా ఈ భేటీ జరుగుతోంది. అభివృద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దడానికి తీసుకోవాల్సిన చర్యలపై ప్రధానంగా చర్చిస్తున్నారు. వివిధ అభివృద్ధి అంశాలు, విధానపరమైన అంశాలపై చర్చ జరుపుతున్నారు.కాగా, ఈ సమావేశానికి ప్రతిపక్ష ఇండియా కూటమి పార్టీలకు చెందిన నేతలు హాజరుకాలేదు. ఇటీవల కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్‌లో ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో వివక్ష చూపారంటూ నిరసిస్తూ తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, తమిళనాడు సీఎం ఎంకే స్టాలిన్, పంజాబ్ సీఎం భగవంత్ మాన్, కేరళ సీఎం పినరయి విజయన్, కర్ణాటక సీఎం సిద్ధరామయ్య, హిమాచల్ ప్రదేశ్ సీఎం సుఖ్ విందర్ సింగ్ సుఖు ఈ భేటీని బాయ్ కాట్ చేశారు. అయితే పశ్చిమ్‌బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ మాత్రం ఈ సమావేశానికి హాజరుకావడం గమనార్హం. బడ్జెట్‌లో తమ రాష్ట్రంపై చూపిన వివక్షను ప్రశ్నించేందుకే తాను ఈ సమావేశంలో పాల్గొం టున్నానని తెలిపారు. అలాగే ఎన్డీయే హయాంలో తీసుకువచ్చిన నీతి ఆయోగ్‌ను ఆమె రద్దు చేసి, అంతకుముందున్న ప్రణాళిక సంఘాన్ని పునరుద్ధరించాలని సమావేశానికి ముందు మీడియాతో మాట్లాడారు

# ఏటీఎంలలో పెట్టాల్సిన రూ.2 కోట్లతో పరారీ.. గుర్తుపట్టకుండా గుండు గీయించుకొని..!



అమరావతి : ఏటీఎంలలో నింపాల్సిన డబ్బులతో ఓ ఉద్యోగి పరారయ్యాడు.. ఏకంగా రూ.2 కోట్ల 20 లక్షలకు పైగా క్యాష్‌తో కనబడకుండా పోయాడు..అంతేకాదు.. గుండు గీయించుకున్నాడు.. కానీ, కేవలం 12 గంటలు కూడా గడవకముందే పోలీసులకు చిక్కాడు.. పూర్తి వివరాల్లోకి వెళ్తే.. రాజమండ్రి పోలీసులకు చిక్కిన ఘరానా దోపిడికి పాల్పడిన హిటాచీ క్యాష్ మేనేజ్ మెంట్ సంస్థ ఉద్యోగి వాసంశెట్టి అశోక్.. ఏటీఎంల్లో నింపాల్సిన రెండు కోట్ల 20 లక్షల 50 వేల రూపాయలతో అశోక్ పరారయ్యాడు.. హెచ్‌డీఎఫ్‌సీ దానవాయిపేట బ్రాంచ్ నుండి డబ్బులు విత్ డ్రా చేసి బయట ఏటీఎం సెక్యూరిటీ కళ్లు గప్పి దోడ్డి దారిన పరారయ్యాడు అశోక్.. ఇక, హిటాచీ క్యాష్ మేనేజ్ మెంట్ సంస్థ యాజమాన్యం ఇచ్చిన ఫిర్యాదుతో రంగంలోకి దిగిన రాజమండ్రి వన్ టౌన్ పోలీసులు.. ఆరు బృందాలతో గాలింపు చర్యలు చేపట్టారు..అయితే, నిందితుడు అశోక్ డబ్బులతో సిఫ్ట్ కారులో ఉడాయించిననట్లు సమాచారం సేకరించారు పోలీసులు.. కారును అంబేద్కర్ కోనసీమ జిల్లా కొత్తపేటలో వదిలి పరారయ్యాడు.. స్వగ్రామం కపిలేశ్వరం మండలం మాచర్ల మెట్ట గ్రామంలోని తన ఇంట్లో ఉన్న అశోక్ ను తెల్లవారుజామున అదుపులోకి తీసుకున్నారు పోలీసులు.. తనను ఎవరూ గుర్తుపట్టకుండగా ఉండే విధంగా గుండు చేయించుకుని ఊళ్లో తిరిగాడట అశోక్.. మొత్తంగా ఘటన జరిగిన 12 గంటల లోపే ఘరానా దోపిడీ కేసును ఛేదించారు రాజమండ్రి పోలీసులు.. దోపిడీ చేసిన రెండు కోట్ల 20 లక్షల 50 వేల రూపాయలతోపాటు కారు స్వాధీనం చేసుకున్నారు.. ఈ కేసులో ఉదయం 11 గంటలకు రాజమండ్రిలో మీడియా ముందు నిందితులను ప్రవేశపెట్టనున్నారు తూర్పుగోదావరి జిల్లా ఎస్పీ నరసింహామూర్తి.

# కృష్ణమ్మ చెంతకు సంగమేశ్వరుడు..



కర్నూలు : కృష్ణమ్మ పరవళ్లు తొక్కుతోంది. ఎగువన కురుస్తున్న భారీ వర్షాలకు జూరాల ప్రాజెక్టు నుంచి శ్రీశైలంకు వరద నీరు వచ్చి చేరుతోంది. ముఖ్యంగా ఎగువన కర్ణాటక, మహారాష్ట్రలో కురుస్తున్న భారీ వర్షాలకు కృష్ణా నదికి 3 లక్షల క్యూసెక్కులకు పైగా వరద నీరు వస్తుంది. దీంతో ఉమ్మడి కర్నూలు జిల్లాలోని సంగమేశ్వరం వద్ద కృష్ణమ్మ పరవళ్లతో పరిడవిల్లుతుంది. దీంతో నందికొట్కూరు నియోజకవర్గం, కొత్తపల్లి మండలంలో వెలసిన సప్తనదుల సంగమేశ్వర ఆలయానికి కృష్ణా జలాలు చుట్టు ముట్టాయి. ప్రస్తుతం సంగమతీరం ప్రాంతం సంద్రాన్ని తలపిస్తోంది. గత ఐదురోజులుగా శ్రీశైల జలాశయంకు వరద పోటెత్తడంతో సంగమేశ్వరం వద్ద ప్రకృతి అందాలను వీక్షించేందుకు పర్యాటకులు క్యూ కడుతున్నారు. సంగమేశ్వరం జల వారధి కావడంతో ఆలయ ప్రధాన అర్చకులు తెలకపల్లి రఘురామ శర్మ శనివారం ఉదయం అంత్య పూజలు నిర్వహించారు. ఇక వరద జలాలు ఆలయంను ముంచెత్తాయి. సప్త నదుల సంగమేశ్వరుడిని గంగమ్మ తాకి పరవశించింది. దీంతో సంగమేశ్వరుడు గంగమ్మ ఒడిలోకి జారుకుంటున్న అపురూప దృశ్యం పర్యాటకులకు కనులవిందు కలిగించింది. మరోపక్క పతిని తాకిన గంగమ్మ పరవశం పొందుతోంది. ఈ సతీపతుల సంగమానికి ఆలయ పురోహితుడు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ అపురూపమైన అద్భుతమైన దృశ్యాన్ని చూసేందుకు భక్తులు పోటెత్తుతున్నారు. వాస్తవంగా గత ఫిబ్రవరిలో సంగమేశ్వరం బయటకు బయలు పడింది. ఆరు నెలలు భక్తుల పూజలందుకున్న సంగమేశ్వరుడు ఆరు నెలల అనంతరం జూలై 27వ తారీఖున కృష్ణమ్మ ఒడిలోకి చేరుకున్నాడు. ప్రస్తుతం శ్రీశైలం జలాశయంలో 870 అడుగులకు పైగా నీటిమట్టం ఉంది. సాధారణంగా శ్రీశైలం జలాశయ నీటిమట్టం 850 అడుగులకు చేరుకుంటే సంఘమేశ్వర ఆలయం పూర్తిగా కృష్ణమ్మ ఒడిలోకి వెళ్తుందని ఆలయ అర్చకులు తెలకపల్లి తెలిపారు. మళ్లీ స్వామి అమ్మవార్ల దర్శనం కోసం 7నెలలు ఆగవాల్సిందే. అంటే ఫిబ్రవరిలో తిరిగి ఆల దర్శనం కలగనుంది.

**ఆలయ విశిష్టత :**ఏకంగా ఏడునదులు కలిసే ప్రదేశంలో ఈ ఆలయం ఉంది. ప్రపంచంలో ఎక్కడా ఏడు నదులు కలిసి ఉన్న పుణ్యక్షేత్రం మరొకటి లేదు. ఆలయానికి మరో విశిష్టత ఏమిటంటే శివయ్య దంపతులు ఏడాదిలో 7 నెలలపాటు నీటిలో ఉండి.. కేవలం 5నెలలు మాత్రమే భక్తులకు దర్శనం ఇస్తారు. వేల సంవత్సరాల చరిత్ర ఉన్న పవిత్రస్థలం సంగమేశ్వర క్షేత్రం. ఎందరో మునుల తపస్సుకు ఆశ్రయమిచ్చిన ప్రాంతం. ఆత్మకూరు పట్టణానికి సుమారు 40 కిలోమీటర్ల దూరంలో నల్లమల అటవీ ప్రాంత సమీపంలో కృష్ణానదిలో సంగమేశ్వర ఆలయం ఉంది. సప్తనదీ సంగమంగా పిలువబడే ప్రాంతంలో ఉన్న ఈ ఆలయం %ొ% నివృత్తి సంగమేశ్వరాలయంగా ప్రసిద్ధికెక్కింది. పూర్వం ఈ ప్రాంతంలో దక్షయజ్ఞం జరిగిందని ఆ సమయంలో దక్షుడు తన భార్యను అవమానించడంతో%ొ% ఆమె యజ్ఞ వాటికలో పడి మరణించిందని స్థల పురాణం చెబుతోంది. సతీదేవి శరీర నివృత్తి జరిగిన ప్రాంతం కాబట్టి నివృత్తి సంగమేశ్వరాలయంగా ప్రసిద్ధికెక్కింది. పాండవుల వనవాసం సమయంలో ధర్మరాజు ఇక్కడ శివలింగాన్ని ప్రతిష్టించాలని నిర్ణయించాడు. ధర్మరాజు ఆదేశంతో శివలింగం తీసుకురావడానికి కాశీకి వెళ్లిన భీముడు .. ప్రతిష్ట సమయానికి రాలేదు. రుషుల సూచన మేరకు వేపమొద్దుని శివలింగంగా మలిచి ప్రతిష్టించి పూజలు చేశాడు ధర్మరాజు. దీంతో ఆగ్రహం చెందిన భీముడు తాను తెచ్చిన శివలింగాన్ని నదిలో విసిరేశాడు. భీముడిని శాంతింప జేయడానికి అతను తెచ్చిన శివలింగాన్ని నదీ తీరంలోనే ప్రతిష్టించి, భీమలింగంగా దానికి పేరు పెట్టాడు. భక్తులు భీమేశ్వరున్ని దర్శించుకున్న తర్వాతే సంగమేశ్వరున్ని దర్శించుకోవాలని సూచించినట్లు స్థల పురాణం చెప్తోంది.

**ఆదరణ ఏది :**ఒకప్పుడు ఒక వెలుగు వెలిగిన ఆలయం క్రమంగా శిథిలమై పోయింది. ప్రస్తుతం కనిపిస్తున్న ఆలయాన్ని సుమారు రెండు వందల సంవత్సరాల క్రితం స్థానిక ప్రజలు నిర్మించారు. సుమారు లక్షా ఇరవై వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో ఆలయంతో పాటు, చుట్టూ ప్రాకారం నిర్మించినట్లు శిథిలాలను చూస్తే అర్థమవుతుంది. ఈ ప్రాకారానికి ఉత్తరాన గోపురద్వారం, పశ్చిమ దక్షిణ ద్వారాలపై మండపాలు నిర్మింపబడి ఉండేవని చరిత్ర చెబుతోంది. కానీ, ప్రస్తుతం అవేమీ కనిపించవు. ప్రస్తుతం కనిపించే ప్రధాన ఆలయం అత్యంత సాదాసీదాగా ఉంటుంది. ముఖమండపం పూర్తిగా శిథిలమై పోగా%ొ% అంతరాలయం, గర్భాలయాలు మాత్రమే దర్శనమిస్తున్నాయి. గర్భాలయంలో సంగమేశ్వరుడు పూజలందుకుంటున్నాడు. శివుడి వెనుక వైపున ఎడమ భాగంలో శ్రీలలితాదేవి, కుడి వైపున వినాయకుడు దర్శనమిస్తారు. అంతకు ముందు వారిద్దరికీ వేరు వేరు ఆలయాలు ఉండేవి. అయితే, అవి శిథిలమై పోవడంతో లలితాదేవి, గణపతులను గర్భాలయంలో ప్రతిష్టించారు. అన్ని ఆలయాల్లోలాగా ఈ క్షేత్రంలో నిత్య పూజలు జరుగవు. ఈ ఆలయం ఎక్కువ రోజులు శ్రీశైలం ప్రాజెక్టు నీటిలో మునిగివుండడమే కారణం. మరో గొప్ప విషయం ఏంటంటే.. వేల సంవత్సరాల క్రితం సంగమేశ్వరాలయంలో ప్రతిష్టించిన వేపలింగం ఇప్పటికీ చెక్కుచెదరకపోవడం ఒకింత ఆశ్చర్యం కలిగించక మానదు. ఆలయం ప్రాంగణంలోని అనేక ఉపాలయాల్లో దేవతా మూర్తులు పూజలందుకునే వారు. ఆ ఆలయాలన్నీ శిథిలమవడంతో కర్నూలు జిల్లాలోని అనేక ఆలయాలకు వాటిని తరలించారు. వాటితో పాటు పల్లవ సాంప్రదాయంలో నిర్మితమైన రథం కూడా ఉండేది. దాన్ని పురాతత్వ శాఖ వారు జగన్నాథ గుట్టకు తరలించారు. ఈ ఆలయం మొదట నది ఒడ్డున ఉండేది. శ్రీశైలం డ్యామ్ నిర్మాణం తరువాత సంగమేశ్వరాలయం 23 ఏళ్లపాటు నీటిలోనే మునిగిపోయింది. అసలు ఇక్కడ ఆలయం ఉందనే విషయాన్ని కూడా జనం మర్చిపోయారు. 2003 తరువాత శ్రీశైలం డ్యామ్ నీటిమట్టం పడిపోయిన కాలంలో మాత్రమే ఆలయం నీటి నుంచి బయటపడుతుంది. అప్పటి నుంచి తిరిగి ఆలయంలో పూజలు ప్రారంభమవుతాయి. భవనాశనదికి మాత్రమే పురుషుడి పేరు. ప్రపంచంలో 7 నదులు ఒకేచోట కలిసే ఏకైక ప్రదేశం సంగమేశ్వరం. కర్నూలు జిల్లా కొత్తపల్లి మండలంలో తుంగ, భద్ర, క్రిష్ణ, వేణి, భీమ, మలాపహరిణి, భవనాసి నదులు కలిసే ప్రదేశాన్నే సంగమేశ్వరం అంటున్నారు. ఈ నదుల్లో భవనాసి నది మాత్రమే పురుషుడి పేరున్న నది, మిగిలినవన్నీ స్త్రీ పేర్లున్న నదులే. భవనాసి తూర్పు నుంచి పశ్చిమానికి ప్రవహిస్తే మిగిలిన నదులన్నీ పశ్చిమం నుంచి తూర్పుకు వెళ్తాయి. ఈ నదులన్నీ కలసి జ్యోతిర్లింగం, అష్టాదశ శక్తిపీఠం శ్రీశైలం పుణ్యక్షేత్రాన్ని తాకుతూ ప్రవహించి చివరికి సముద్రంలో కలసిపోతాయి. కర్నూలు నుంచి 95 కిలోమీటర్ల దూరంలో వున్న ఈ క్షేత్రానికి వివిధ మార్గాల ద్వారా చేరవచ్చు. ప్రధానంగా ఆత్మకూరు నుండి సంగమేశ్వరానికి ఆటోలు, జీపుల్లో వెళ్ళవచ్చు. కర్నూలు జిల్లా ఆత్మకూరు నుంచి కపిలేశ్వరమునకు బస్సులో చేరుకుని అక్కడి నుంచి 5 కిలోమీటర్ల దూరంలో వున్న ఈ క్షేత్రానికి ఆటోలు, జీపులలో చేరవచ్చు. సొంత వాహనాల్లో వెళ్ళేవారు ఏ దారిలోనైనా సరాసరి ఆలయం వరకు వెళ్లవచ్చు. తెలంగాణ నుంచి సోమశిల వచ్చి సోమశిల నుంచి పడవల్లో సంగమేశ్వరం చేరుకోవచ్చు.

# The NITI Aayog Meeting and a Prime Minister in Denial



The newly reconfigured Niti Aayog meets [today] under the aegis of Prime Minister Narendra Modi.The chief ministers of all Opposition-ruled states [except Bengal] are boycotting the meeting, arguing that there is no point attending a fiscal planning meeting when the Centre has so openly discriminated against them in the Union Budget.Among other things, the total boycott signals that Centre vs States is likely to be a running firefight in the NDA government's third term.But the most bizarre item of news surrounding the meeting is this: It will be the first time Modi and Manipur chief minister N Biren Singh will be in the same room after ethnic conflict broke out in the state on 3 May last year.Biren Singh had, way back in January, sought a meeting with Modi, but the PM had no time for him. In June, three delegations from Manipurcamped in Delhihoping for a meeting with the PM, but with no luck.Now Biren Singh is reportedly hoping - hoping! - for one-on-one time with the PM on the sidelines of the Niti Aayog meeting, to "brief the PM" on Manipur's critical issues. Why would he need to do that, when he also says that he is in touch with the PM 24/7?All of this is part of Modi's 'Teflon PM' playbook. Whenever something goes wrong, Modi takes great care to distance himself from it - crumbling infrastructure, civil war in Manipur, China's transgressions along the LAC, a collapsing railway ecosystem, whatever, he doesn't want to know, because what he doesn't know about, he can't be held accountable for.The state, meanwhile, continues to simmer. The latest development is that the Naga rebel group NSCN-IM has taken a hand, terming the ongoing violence an attack on Christian Kukis by Meitei armed group Arambai Tenggol. In a statement to the media, the group says:"It is, therefore, natural that NSCN should take a stand to guard the interest and safety of the Christians in Manipur, given the fact that Arambai Tenggol bears a strong animosity towards the Christians, both in spirit and action"Just what the troubled state needs - an armed Naga rebel group threatening to take a hand in the conflict.Meanwhile the Manipur police reports problems with its wireless handsets, hampering communications even as sporadic acts of violence continue in various parts of the state.In Parliament the Congress, which won both Lok Sabha seats from Manipur, has called out the Union government for making no special provisions for the state. The party points out that while the Finance Minister has provided financial assistance to flood-hit Assam, Manipur, despite suffering the twin blows of a catastrophic hailstorm and two successive floods for the first time in over 20 years, did not even merit a mention, far less special aid, in the Budget speech.How does a Central government, whose motto is supposedly sabka saath, sabka vikas, sabka vishwas, get away with so casually, callously, ignoring a state where a civil war has been raging for 452 days now, and counting?This week, the US State Department updated its travel advisory to include Manipur, warning of terrorism and rape (emphasis mine):Revising its travel advisory to include the northeastern states in India, the United States has asked its nationals to not travel to Manipur, Jammu and Kashmir, the India-Pakistan border, and areas in the country where Naxalites are active. In its advisory, the State Department has mentioned that "rape is one of the fastest growing crimes in India, sexual assault at tourist sites and terrorist attacks with little or no warning" to discourage travel to the country.In this connection, note that the tourism sector's outlay has been increased in the 2024 Budget "to achieve 'Amrit Kaal' vision", whatever that is. Sitharaman in her speech said:Tourism has always been a part of our civilisation. Our efforts in to positioning India as a global tourist destination will also create jobs, stimulate investment and unlock economic opportunity for other sectorsIt reminds me of Shashi Tharoor's speech in Parliament this week, in course of which he said the Union Budget reminds him of the mechanic in the garage who told his customer "I couldn't fix your brakes, but I have increased the volume of your horn."The above was is an excerpt from a post that was first published on Prem Panicker's Substack, Smoke Signals. Read the original here.

# PIB Fact-Checks Mamata's 'Mic Shut' Claim, Sitharaman Lashes Out At Her Amid NITI Meet Row

Union finance minister Nirmala Sitharaman lambasted West Bengal chief minister Mamata Banerjee over her allegations of latter's mic being switched off during the ongoing NITI Aayog meeting in New Delhi.She said that it's unfortunate that a chief minister is framing a false narrative. She urged that Banerjee should speak the truth behind this rather than again build a narrative based on falsehood."CM Mamata Banerjee attended the NITI Aayog meeting. We all heard her. Every CM was given the allotted time and that was displayed on the screen which was present before every table…She said in the media that her mic was put off. That is completely false. Every CM was given their due time to speak…It's unfortunate that the chief minister of West Bengal, Mamata Banerjee has claimed that her mic was switched off which is not true…She should speak the truth behind this rather than again build a narrative based on falsehood," news agency ANI quoted Sitharaman as saying.Her remarks came after Banerjee alleged that her that her microphone was deliberately switched off when she started speaking about the allocation of funds for the state. She then walked out of the ongoing meeting."…I was speaking, my mic was stopped. I said why did you stop me, why are you discriminating. I am attending the meeting you should be happy instead of that you are giving more scope to your party your government. Only I am there from the opposition and you are stopping me from speaking…This is not only the insult of Bengal but also of all regional parties…" she alleged.Banerjee further said that she was the only opposition voice at the meeting but claimed she was still not given proper time while other speakers before her spoke for 10-15 mins, including Andhra Pradesh CM Chandrababu Naidu who she said spoke for around 20 minutes.

# Donald Trump Or Kamala Harris: Astrology Expert Predicts The Next US President



I remember, in the last US election, the astrologer community was betting on Donald Trump winning again. However, I predicted Joe Biden's victory and was trolled on social media.But, I was proved right. After Biden's win, I had also predicted that Trump supporters would indulge in riots immediately after the elections. This was based on the US's astrology chart.Now, the much-awaited elections are slated for November 2024. Initially, two contenders were running for President - Biden and Trump. Assessing the situation in which Biden was sailing and eventually dropping out, I weighed other contenders in his place and analysed first the chart of Kamala Harris.Apart from Kamala Harris, I have also analysed charts of other Democrats like, Gretchen Whitmer, the two-term governor of Michigan and a popular leader from the Midwest. She has campaigned for Biden in the past and has not been shy about her political aspirations. Based on her chart (August 23, 1971, at 20.51, Lansing, Michigan, USA) she is not a winning candidate against Trump. Another probable candidate could have been California's Governor, Gavin Newsom (born on October 10, 1967, at 10.13 am, in San Francisco, USA); he is from the Biden administration. Based on his chart, he also is not a winning candidate against Trump.As per Reuters IPSOS poll, the only person who could beat Trump in November was Michelle Obama. However, the former First Lady has repeatedly said she does not have presidential aspirations.Hillary Clinton is also being pressurised to run for the presidential elections. She was born on October 26, 1947, at 18.45 in Chicago, Illinois, USA. Having analysed her chart, I can say that she is also not a competitive candidate against Trump.The reason for analysing all the other probable candidates is to ensure that all options, apart from Kamala Harris, are weighed . You never know, if another name pops up later at the Democrats convention.Democrats convention is scheduled between August 19 to 22, 2024, at the United Center in Chicago, Illinois. By tradition, because the Democratic Party currently holds the White House, its convention will be conducted after the 2024 Republican National Convention, which was held from July 15 to 18, 2024. As of now, the fight is between Trump and Harris.It was obvious from Biden's chart that the period was not conducive with respect to his health. Based on the chart, his health will be critical in the next one year. Given the situation, he has already backed off and endorsed Harris as the candidate from the Democrats' side for President.Based on the analysis of the charts of Harris and Trump, it is clear that the latter will win the elections. In case, another person is appointed in place of Harris, then (if at all, the leaders at the Democrats Convention decide to push another candidate in place of Kamala Harris, which most likely may not be), the chart of that person needs a fresh analysis in comparison to Trump's.

# One soldier killed, four injured in exchange of fire in Jammu & Kashmir's Kupwara

Srinagar: A soldier was killed while four others, including a major-rank officer, were injured during an ongoing encounter between the Army and extremists in frontier Kupwara district of north Kashmir on Saturday.The exchange of fire took place on a forward post in Kamkari, Macchal Sector in Kupwara near the Line of Control (LoC), the Army said.The movement of terrorists was detected by the Army during searches near Kamkari post, sources said. As the army challenged the terrorists, they fired upon the party, which was effectively retaliated, triggering off a gunfight in which five soldiers, including a major, were injured.The injured soldiers were immediately shifted to hospital, where one of them



succumbed to his injuries, sources added.There has been no official confirmation about the death of the soldier till this report was filed.Earlier Army's Chinar Corps in a post on X, said: "There has been exchange of fire with unidentified personnel on a forward post in Kamkari, Macchal Sector on the line of control. One Pakistani person has been killed while two of our soldiers have suffered injuries and have been evacuated."In recent months, there has been an increase in infiltration attempts along the LoC in Kashmir. This surge is a significant security concern, as it highlights persistent efforts by militants to cross the border from Pakistan into Indian territory.On Wednesday, a soldier and a terrorist were killed in a similar gunfight in the Trumkhan Top area of the same district. The gunfight ensued after the security forces foiled an infiltration bid in the area.In another incident on July 14, Army foiled an infiltration bid along the LoC in Keran sector of Kupwara. Three unidentified terrorists were killed during the anti-infiltration operation.

# The era of toll plazas is over, now toll tax will be deducted from satellite only - know five big things

Sattelite Toll System: Toll plazas can be closed in India. Because now the technology of toll deduction is coming from satellite. Let us tell you what are the five big things about this.Satellite Toll System: If someone travels with his vehicle in India. And he goes from one state to another. So he has to pay toll tax. Toll plazas have been built in India for toll tax. Where vehicles have to pay toll tax. There was a time when people had to get a slip for toll tax by standing in a line of vehicles. And had to pay tolls manually. But now the situation has completely changed.Fastag is now used for toll tax in India. For this, there is no need to stand in lines. Now the scanner installed at the toll plaza scans the fastag installed on your vehicles. And your toll is deducted. But now the news is coming that toll plazas can be closed. Because now the technology of toll deduction is coming from satellite. Let us tell you the five important things about this.There is going to be a big change in the way toll tax is paid in India. The Government of India is preparing to launch a satellite-based toll system. This satellite-based system is called GNSS Toll Electronic System i.e. Global Navigation Satellite System. Union Road and Transport Minister of the Government of India, Nitin Gadkari, has also stated this in the Rajya Sabha recently. He said that there is a plan to install GNSS based toll system on some selected national highways in India.With the implementation of the Global Navigation Satellite System, all vehicles will not need to take Fastag from different banks. Nor will there be a hassle of recharge. The new system will be directly connected to the satellite. For this, a toll booth can be built at a different place. From where the data of all the vehicles passing on the highway will be collected? The toll will be charged according to the distance traveled by the vehicle.If Global Navigation Satellite System is implemented in entire India, then there will be no need for physical toll plazas in India. Because there will be no need to stop vehicles for toll collection. And when there will be no need to search for vehicles, then there will be no need for toll plazas. That is, toll plazas can be completely abolished in future.Let us tell you that the Government of India is currently going to implement GNSS Global Navigation Satellite System only at selected places. It will currently work on hybrid model in India. That is, toll will be deducted through Global Navigation Satellite System and toll will continue to be deducted through Fastag as well.Because no planning has been done yet to implement Global Navigation Satellite System completely in India. There are around 599 national highways in India. So in such a situation, it is not completely correct to say that toll plazas will be completely closed. The government is currently thinking of implementing the GNSS toll system on only a few of these highways. That means on the rest of the highways, toll will continue to be deducted through Fastag.

# Why did Rahul Gandhi refuse to accept the bungalow in which he lived for 19 years?



New Delhi: In 2004, when Rahul Gandhi was elected to Lok Sabha for the first time, he was allotted bungalow number 12 on Tughlaq Lane in Lutyens Delhi.This bungalow was built for ministers, but citing SPG, Manmohan Singh government allotted it to Rahul.Rahul lived in this bungalow for 19 years, witnessing the rise and fall of the Congress party in the 21st century. However, after 19 years, he has refused to continue residing there.

Rahul Gandhi rejects Housing Department's offer

After Rahul Gandhi became the Leader of Opposition in the Lok Sabha, the Housing Department is working on allotting a new bungalow for him. This position is equivalent to that of a minister, so he is entitled to a Type-8 bungalow.According to sources, Lok Sabha's housing department initially offered him the same bungalow on Tughlaq Lane. Officials suggested he could continue living there, but Rahul rejected the offer, citing Vaastu concerns with its entrance and exit.Subsequently, they proposed bungalow number 5 in Sunhari Bagh, but Rahul has not yet accepted it. However, his sister, Priyanka Gandhi, visited the bungalow on Friday.When Rahul Gandhi first moved to the Tughlaq Lane bungalow, Congress was in power, and it was considered a power centre during Manmohan Singh's government. However, post-2014, Congress faced successive losses.In 2019, after a significant defeat, Rahul stepped down as party president. His membership was cancelled in 2023, leading to the loss of his bungalow. He then moved to 10 Janpath with his mother, Sonia.Living at 10 Janpath proved fortunate for Rahul, as Congress almost doubled its seats in the 2024 elections, securing the Leader of Opposition role.

Where is Sunhari Bagh bungalow no. 5?Sunhari Bagh bungalow, also located in Lutyens Delhi under NDMC jurisdiction, is 2.5 km from Parliament .According to the Housing Department, there are eight types of bungalows. Types 1 to 4 are for government employees, and Types 5 to 7 are for MPs, allocated based on seniority.Type 8 bungalows are for Union Ministers, former PMs, former Presidents, former Vice Presidents, and Supreme Court judges.

# Congress Claims 'Bulldozer War' Within BJP To Remove Adityanath From UP CM Post

Following the recent Lok Sabha election results, the internal discord within the Bharatiya Janata Party (BJP) has come under scrutiny, with Congress leader Randeep Surjewala accusing the party of engaging in a 'bulldozer war' against itself.This internal strife within the BJP follows claims made by Delhi Chief MinisterArvind Kejriwalduring the Lok Sabha campaign. Kejriwal had claimed that Amit Shah would succeed Modi as Prime Minister on Modi's 75th birthday, 17 September 2025. He also suggested that Yogi Adityanath would be removed as UP Chief Minister within two months of the election results.Surjewala claimed, “Deputy Chief Minister Keshav Prasad Maurya has been summoned to Delhi, with indications to remove Chief Minister Yogi Adityanath (Yogi ko thok do). I am unsure whether it is Prime Minister Narendra Modi, Home Minister Amit Shah, or J.P. Nadda orchestrating these moves—only they know their own agenda. It appears that Yogi Ji is now targeting his own deputy and the party.”He further alleged an internal battle within the saffron party and remarked, “The BJP is currently waging a 'bulldozer war'. This situation is unacceptable as the UP government seems to be bulldozing the interests of the people. We, as the INDIA alliance—comprising the Samajwadi Party, Congress, and others—are committed to working together for the welfare of the citizens. ”Speculation regarding potential changes in the UP government intensified when Adityanath held meetings with representatives from different regions of the state. Notably, Deputy Chief Minister Keshav Prasad Maurya did not attend the meeting in the Prayagraj division, and BJP state president Bhupendra Chaudhary was absent from the Moradabad meeting. Although Brajesh Pathak was also missing from a meeting held on 26 July in Lucknow, his absence was attributed to personal reasons.Varanasi Civic Body's Order To Shut Meat Shops On Kanwar Yatra Route Challenged In Allahabad High Court

**Delhi CM Kejriwal's Claim And Yogi Adityanath's Response**

During the Lok Sabha election campaign,Delhi CM Kejriwalcited the BJP's policy, established by Modi, to remove anyone over the age of 75 from party and government positions. He contended, “This rule led to the retirement of prominent figures like



Lal Krishna Advani and Murli Manohar Joshi. It is now being used to clear the way for Amit Shah.”He further claimed that Yogi Adityanath was the last remaining threat to Amit Shah's assent; hence, PM Modi and Amit Shah were planning to remove him from Shah's way. "If they form the government, Yogi Adityanath will also be removed from the CM's post within two months," Kejriwal said.In response, Adityanath dismissed Kejriwal's statements, accusing him of losing his grip on reality following his incarceration. According to PTI, Adityanath said, “Kejriwal has lost his mind after going to jail. The Delhi CM, who shattered Anna Hazare's aspirations and sided with the corrupt, is now targeting me. He has embraced the Congress, against whom Anna protested, like a necklace.”

# Bengaluru hostel murder case: CCTV footage shows brutality & apathy

Bengaluru: The CCTV footage of the murder of a 24-year-old woman from Bihar, a private firm employee, emerged on Friday, showing the brutality of the attack and the unfortunate apathy of the hostel mates.The woman, Kriti Kumari, was murdered on the premises of her Paying Guest (PG) hostel in the Koramangala locality of Bengaluru on Tuesday.The preliminary probe revealed that the murderer was Abhishek, a native of Bhopal in Madhya Pradesh. Abhishek was in a relationship with Kriti Kumari's friend and colleague. Abhishek's lover hailed from Maharashtra.Abhishek used to visit the PG hostel and often travelled to Bengaluru from Bhopal to date his girlfriend. The relationship, however, soured between them, and the victim and her friends started to avoid him. Sometime ago Abhishek came to the PG hostel and created a ruckus following which Kriti Kumari helped her friend shift to a new PG hostel, and both stopped taking his calls.Enraged by this, Abhishek came



to the PG hostel where Kriti Kumari was staying on Tuesday night and committed the crime.The CCTV footage shows Abhishek walking towards Kriti's room holding a plastic bag in his hand. Abhishek knocks on the door and enters the room. Soon after, Abhishek is seen dragging her out and Kriti struggles to get out of his clutches.Abhishek, who was holding a knife in one hand, grabs Kriti's neck. Even as Kriti struggles to avoid being stabbed, the killer manages to stab her repeatedly. As Kriti loses the strength to defend herself, the killer takes his time and attacks her again.Even after Kriti collapses, the killer holds her by the hair and stabs her. He then takes a step away from her, and after seeing her still breathing, he tries to slit her throat again before running away.Kriti manages to sit up after the brutal attack and cries for help. The PG hostel mates slowly open their doors but none dare to help Kriti. They are seen trying to make phone calls. They talk among themselves as Kriti manages to sit for some time, bleeding severely.One of the young women staying is seen slowly opening the door, peeping out, and then going back to her room. Kriti pleads with another woman standing at a distance. As the girl standing at a distance takes steps towards her, Kriti collapses finally, the CCTV footage shows.Bengaluru Police Commissioner B. Dayananda said on Friday that the police have formed three special teams to nab the accused. Sources said that the teams have gone to Bhopal and other places in Madhya Pradesh. The accused Abhishek had switched off his phone and disappeared, sources said.

రాయల్ జర్నలిజం
ద్విభాషా దినపత్రిక ROYAL JOURNALISM

రాయల్ సినిమా




రాయల్ స్పోర్ట్స్

# సుమంత్ ఆ రెండు హిట్ సినిమాలు చేసుంటే




కింగ్ నాగార్జున తర్వాత అక్కినేని నాగేశ్వరరావు నట వారసత్వంతో ఆయన మనవడు సుమంత్ టాలీవుడ్ లోకి అడుగు పెట్టారు. రామ్ గోపాల్ వర్మ దర్శకత్వంలో తెరకెక్కిన ప్రేమ కథ సినిమాతో సుమంత్ హీరోగా ఎంట్రీ ఇచ్చారు. ఆ సినిమా మంచి టాక్ సొంతం చేసుకుంది. కమర్షియల్ గా ఆశించిన స్థాయిలో సక్సెస్ అందుకోలేదు. అయితే నటుడిగా సుమంత్ కి ప్రేమ కథ చిత్రం మంచి గుర్తింపు తీసుకువచ్చింది. సుమంత్ కి కమర్షియల్ గా ఫస్ట్ సక్సెస్ వచ్చింది మాత్రం సత్యం సినిమాతోనే. ఆ మూవీ లవ్ స్టోరీతో తెరకెక్కి మంచి హిట్ సొంతం చేసుకుంది. తర్వాత గౌరీ సినిమాతో మరో సూపర్ హిట్ ని తన ఖాతాలో వేసుకున్నారు. అక్కడ నుంచి వరుసగా సినిమాలు చేస్తూనే వస్తున్నారు. అయితే ఈ రెండు చిత్రాల స్థాయిలో మరో సక్సెస్ అతనికి లభించలేదు. గౌతమ్ తిన్ననూరి దర్శకత్వంలో తెరకెక్కిన మళ్లీ రావా సినిమా చాలా కాలం తర్వాత ఆయనకి సక్సెస్ అందించింది. ప్రస్తుతం సుమంత్ ఓవైపు ఇతర స్టార్స్ సినిమాలలో కీలక పాత్రలు చేస్తూనే హీరోగా కూడా కమర్షియల్ సక్సెస్ అందుకోవడానికి ప్రయత్నం చేస్తున్నారు. ఆయన చేతిలో అనగనగా ఒక రౌడీ, వారాహి అనే రెండు సినిమాలు ఉన్నాయి. ఈ రెండు కూడా భిన్నమైన కథలతోనే తెరకెక్కుతూ ఉండడం విశేషం. తాజాగా సుమంత్ అహం రీబూట్ అనే మూవీతో ఓటీటీ ద్వారా ప్రేక్షకులను పలకరించారు. కేవలం ఒకే క్యారెక్టర్ తో ఈ చిత్రం తెరకెక్కింది. ఇదిలా ఉంటే సుమంత్ తన కెరీర్ లో రెండు బ్లాక్ బాస్టర్ హిట్స్ ని మిస్ చేసుకున్నాడు. తరుణ్ హీరోగా వచ్చిన మొదటి చిత్రం నువ్వే కావాలి ఫస్ట్ సుమంత్ హీరోగా చేయాలని అనుకున్నారంట. అయితే ఎందుకనో అది సెట్ కాలేదు తర్వాత పవన్ కళ్యాణ్ తొలిప్రేమ స్టోరీ కూడా ముందుగా సుమంత్ దగ్గరికే వెళ్ళిందంట. కానీ ఈ సినిమా కూడా ఆయన చేయడానికి ఇంట్రెస్ట్ చూపించలేదంట. మరోసారి పూరి జగన్నాథ్ దేశముదురు కథని సుమంత్ కి వినిపించారంట. అయితే ఈ కథ తనకి సెట్ కాదని ఆయన వదిలేసారు. చాలా సందర్భాల్లో ఈ విషయాన్ని కూడా చెప్పారు. దేశముదురు సినిమాలో క్యారెక్టర్ కి అల్లు అర్జున్ పర్ఫెక్ట్ గా సెట్ అయ్యారని, ఆ సినిమా మిస్ చేసుకోవడం వల్ల తనకి ఎలాంటి బాధ లేదని పలు ఇంటర్వ్యూలలో చెప్పారు. తొలిప్రేమ, నువ్వే కావాలి సినిమా ఎందుకు మిస్ చేసుకున్నారనేది తెలియదు. ఒకవేళ ఈ రెండు సినిమాలు చేసి ఉంటే హీరోగా సుమంత్ స్టార్ ఇమేజ్ అందుకునేవాడనే మాట వినిపిస్తుంది. ఏది ఏమైనా మంచి టాలెంటెడ్ హీరో అయ్యుండి కూడా సుమంత్ ఆశించిన స్థాయిలో టాలీవుడ్ లో సక్సెస్ కాలేకపోయారు. చాలా రోజుల నుంచి మంచి కమ్ బ్యాక్ సినిమా కోసం సుమంత్ వెయిట్ చేస్తున్నారు. మరి ఆయనకి బ్లాక్ బస్టర్ హిట్ ఇచ్చే చిత్రం ఏమవుతుందనేది వేచి చూడాలి.

# 'యానిమల్' సీక్వెల్‌పై త్రిప్తి ఏమందంటే?



యానిమల్ ముందు– యానిమల్ తర్వాత తన కెరీర్ గురించి విశ్లేషించింది త్రిప్తి దిమ్రీ. యానిమల్ సినిమాతో తనకు గొప్ప గుర్తింపు వచ్చిందని, అంతకుముందు తాను నటించిన సినిమాలను కూడా ఆ తర్వాత వీక్షిస్తున్నారని, పెరిగిన తన ఫాలోయింగ్ గురించి చాలా ఆనందం వ్యక్తం చేసింది. ఓటీటీలోను తనకు విపరీతమైన క్రేజ్ పెరిగిన విషయాన్ని గుర్తించానని.. యానిమల్ సినిమాని ఓటీటీలో చూసి ఎక్కువమంది తనకు అభిమానులయ్యారని కూడా అంగీకరించింది. ఆసక్తికరంగా యానిమల్ చిత్రం ఓవర్ నైట్ స్టార్ ని చేయడమే కాదు.. త్రిప్తి దిమ్రీకి నేషనల్ క్రష్ అనే బిరుదును కూడా తెచ్చింది. అయితే అలాంటి కీలకమైన ఫ్రాంఛైజీలో తాను భాగం కాబట్టి త్రిప్తికి ప్రతిసారీ యానిమల్ పార్క్ గురించి ఒక ప్రశ్న ఎదురవుతూనే ఉంది. దీనికి ఇప్పుడు స్పందిస్తూ తాను కూడా చాలా మంది అభిమానుల్లానే యానిమల్ పార్క్ గురించి ఎదురు చూస్తున్నానని, కానీ ఆ సినిమా ఎప్పుడు ప్రారంభమవుతుంది? అనేది తనకు తెలియదని చెప్పింది. కథేమిటి? షూట్ ఎప్పుడు స్టార్ట్ చేస్తారు? అనేది కూడా తనకు తెలియదని అన్నారు. అలాగే యానిమల్ సినిమాపై విమర్శలు వచ్చాయి. ఇలాంటివి సినిమాల విషయంలో చాలా సహజం! అని కూడా త్రిప్తి వ్యాఖ్యానించింది. ప్రతి ఒక్కరూ ఇలాంటివి ఏదో ఒక సమయంలో ఎదుర్కోవాల్సిందే. అలాగే యానిమల్ లో నటించినందుకు చాలా మంది నుంచి చాలా నేర్చుకున్నానని కూడా త్రిప్తి వెల్లడించింది. యానిమల్ విజయం తనలో చాలా ఆనందాన్ని నింపిందని తెలిపింది. త్రిప్తి నటించిన బ్యాడ్ న్యూజ్ ఇటీవల విడుదలై నెగెటివ్ సమీక్షలను అందుకుంది. కానీ అద్భుతమైన ఓపెనింగులు సాధించిన సంగతి తెలిసిందే. ఇందులో విక్కీ కౌశల్, అమీ విర్క్ ఇతర ప్రధాన పాత్రల్లో నటించారు. లైలా మజ్ను, బుల్బుల్, ఖలా వంటి చిత్రాల్లో త్రిప్తి గతంలో నటించింది. యానిమల్ లో జోయా పాత్ర కంటే మంచి పాత్రలు చేసింది. కానీ అప్పుడు రాని గుర్తింపు యానిమల్ తర్వాత మాత్రమే తనకు దక్కింది. ఏదైనా ఒక బ్లాక్ బస్టర్ హిట్ లో నటిస్తే దాని ప్రభావం ఎలా ఉంటుందో చెప్పేందుకు యానిమల్ విజయం ఒక ఉదాహరణగా నిలిచింది. యానిమల్ తర్వాత నేషనల్ క్రష్ అని ట్యాగ్ అందుకోవడమే కాదు..ఇటీవల ఎక్కువ మంది ప్రజలు ఖలా, బుల్బుల్‌ని చూస్తున్నారని త్రిప్తీ గత ఇంటర్వ్యూలో వెల్లడించింది. ఇప్పుడు పూర్తి స్థాయిలో టేకాఫ్ అయిన తన కెరీర్ విషయానికొస్తే...ఇప్పుడు తనకు అవకాశాల పరంగా కొదవే లేదని తెలిపింది. నేను పెద్ద తెర– ఓటీటీ తెరల మధ్య సమతుల్యతను కొనసాగించాలనుకుంటున్నాను. నాకు సవాలుగా ఉండే పని మాత్రమే కావాలి. అది %ఋ% నా లేక పెద్ద తెర అవకాశమా అన్నది ఆలోచించను అని కూడా గతంలో తెలిపింది. త్రిప్తి తదుపరి ఆషిఖి 3లో నటిస్తోంది. దీంతో పాటు పలు ఫ్రాంఛైజీ చిత్రాల్లో అవకాశాలు దక్కించుకుంది.

# కీర్తి సురేష్ పెళ్లి అసలెవరితో? ఏంటీ రూమర్లు?



హీరోహీరోయిన్ల పెళ్లికి సంబంధించి ఎన్నో రకాల వార్తలు ఎప్పుడూ వైరల్ అవుతూనే ఉంటాయి. దీంతో వాటిపై స్పందించడానికి ఎవరూ పెద్దగా ఆసక్తి చూపించరు. కానీ అవే రూమర్లు ఎక్కువ అయితే ఒక్కోసారి స్పందిస్తుంటారు. తాజాగా స్టార్ హీరోయిన్ కీర్తి సురేష్ కూడా అదే పని చేసింది. తన పెళ్లికి సంబంధించి వస్తున్న వార్తలపై రియాక్ట్ అయింది. అదే సమయంలో ఇంట్రెస్టింగ్ కామెంట్స్ కూడా చేసింది అమ్మడు. తన చిన్ననాటి ఫ్రెండ్ ను కీర్తి సురేష్ వివాహం చేసుకుంటుందని గత కొద్ది రోజులుగా ఊహాగానాలు చక్కర్లు కొడుతున్నాయి. లేకుంటే ప్రముఖ కోలీవుడ్ కంపోజర్ తో ఏడడుగులు నడుస్తుందని టాక్ వినిపిస్తోంది. దీంతో తన అప్ కమింగ్ మూవీ రఘు తాత ప్రమోషన్స్ లో భాగంగా తన పెళ్లి వార్తలపై స్పందించింది. అభిమానులతో ముచ్చటిస్తూ క్లారిటీ ఇచ్చింది. విమర్శల నుంచి కొత్త విషయాలు నేర్చుకోవడానికి ఇష్టపడతానని తెలిపింది. తానెప్పుడూ రూమర్లపై స్పందించనని తెలిపింది కీర్తి సురేష్. ఏదైనా రూమర్ పై క్లారిటీ ఇస్తే చాలు.. అదే నిజమని అందరూ భావిస్తారని చెప్పింది. అయితే తన యాక్టింగ్ తోపాటు సినిమాపై విమర్శలు చేస్తే తప్పకుండా స్వీకరిస్తానని పేర్కొంది. వాటి నుంచి కొత్త విషయాలు నేర్చుకోవడానికి ఇష్టపడతానని వెల్లడించింది. పర్సనల్ తోపాటు ఫ్యామిలీ విషయాల గురించి కామెంట్స్ చేస్తే వాటిని అసలు పట్టించుకోనని తెలిపింది కీర్తి సురేష్. వాళ్లు చేసిన కామెంట్స్ ను సీరియస్ గా తీసుకోవాల్సిన అవసరం లేదని చెప్పింది. ముఖ్యంగా తన పెళ్లి వార్తల్లో నిజం లేదని తెలిపింది. కీర్తి పెళ్లి గురించి రూమర్స్ రావడం ఇదేం ఫస్ట్ టైమ్ కాదు. గతంలో చాలాసార్లు అనేక వార్తలు వైరల్ అయ్యాయి. వాటన్నింటినిపై ఆమె తల్లిదండ్రులు ఓసారి రియాక్ట్ అయ్యారు. తమ కుమార్తె వివాహం గురించి వస్తున్న రూమర్స్ నిజం కావని ఖండించారు. ఇప్పుడు కీర్తి రియాక్ట్ అయింది. ప్రస్తుతం కీర్తి కామెంట్స్ సోషల్ మీడియాలో వైరల్ గా మారాయి. మరి ఇప్పటికైనా అమ్మడు పెళ్లి రూమర్లు ఆగుతాయో లేదో చూడాలి. అసలు ఎవరితో కీర్తి పెళ్లి అని నెటిజన్లు అంటున్నారు. నేను శైలజ సినిమాతో టాలీవుడ్ లోకి వచ్చిన కీర్తి సురేష్.. మహానటి మూవీతో ఓ రేంజ్ లో అలరించింది. నేషనల్ అవార్డు కూడా అందుకుంది. ఇప్పుడు తెలుగు, తమిళంలో వరుస సినిమాలు చేస్తూ బిజీగా ఉంటోంది. బాలీవుడ్ పై కూడా ఫోకస్ పెట్టింది కీర్తి సురేష్.

# గట్టి కమ్ బ్యాక్.. ఒకేసారి మూడు హిట్లతో!



సంగీత దర్శకుడు దిలీప్ కుమార్.. ఈయనెవరో అని ఆలోచిస్తున్నారా? అదేనండీ ఆస్కార్ విన్నింగ్ మ్యూజిక్ డైరెక్టర్ ఏఆర్ రెహమాన్. ఆయన అసలు పేరు దిలీప్ కుమారే. అయితే రెహమాన్ పేరు వినగానే.. మనసును హత్తుకునే సంగీతం అందరికీ గుర్తుకొస్తుంది. ఇండియన్ ఫిల్మ్ ఇండస్ట్రీలో ఎన్నో అద్భుతమైన పాటలకు తన మ్యూజిక్ తో ప్రాణం పోశారు. తెలుగు, తమిళ, హిందీలో ఎన్నో సినిమాలకు వర్క్ చేసి అలరించారు. తొలి సినిమాతోనే నేషనల్ అవార్డు అందుకుని సత్తా చాటారు. ఎవర్ గ్రీన్ సూపర్ హిట్ మూవీ రోజాతో మ్యూజిక్ డైరెక్టర్ గా కెరీర్ స్టార్ట్ చేసిన రెహమాన్ కు సంగీత ప్రపంచంలో స్పెషల్ ఛాప్టర్ ఉంటుంది. ఎన్నో ఆణిముత్యాల్లాంటి ఆల్బమ్స్ ను అందించి ప్రత్యేక ట్రెండ్ ను సృష్టించారు. రోజా, బాంబే, దిల్ సే, తాల్, ప్రేమికుడు, జెంటిల్ మ్యాన్, ఇండియన్, రంగీలా, లగాన్, సఖి, స్వదేశ్, రంగ్ దే బసంతి, గురు, ఏ మాయ చేసావే వంటి అనేక సినిమాలకు అదిరిపోయే మ్యూజిక్ ను అందించారు. కానీ కొన్ని కొంత కాలంగా రెహమాన్ అవుట్ పుట్ అనుకున్నంత స్థాయిలో ఉండటం లేదు. లింగా, మొహెంజొదారో, బిగిల్, మెర్సల్, హీరోపంతి 2 వంటి చిత్రాల్లో రెహమాన్ మార్క్ కనిపించలేదని చెప్పాలి. మణిరత్నం డ్రీమ్ ప్రాజెక్ట్ పొన్నియన్ సెల్వన్ కు అందించిన మ్యూజిక్ కూడా అంచనాలకు తగ్గట్టు లేదు. దీంతో సినిమాల్లో రెహమాన్ మార్క్ మిస్ అవుతుందని విమర్శలు వస్తున్నాయి. ఇదే సమయంలో రెహమాన్ గట్టి కమ్ బ్యాక్ ఇచ్చారు! తన వర్క్ తో మళ్లీ తన మార్క్ ఏంటో చూపిస్తున్నారు. మాలీవుడ్ ఆడు జీవితం సినిమాకు అద్భుతమైన మ్యూజిక్ అందించారు. బాలీవుడ్ చమ్కిలా మూవీతో కూడా అలరించారు. ఇటీవల వచ్చిన ధనుష్ రాయన్ సినిమాకు బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అదిరిపోయే రీతిలో ఇచ్చారు. ఎన్నో సన్నివేశాలను తన బ్యాక్ గ్రౌండ్ స్కోర్ తోనే నిలబెట్టేశారు. రివ్యూల్లో అంతా ఈ విషయాన్ని ప్రత్యేకంగా ప్రస్తావించారు. ఇంతకు ముందు వినని కొత్త వాయిద్యాలను రాయన్ మూవీ కోసం రెహమాన్ వాడినట్లు తెలుస్తోంది. మొత్తానికి రాయన్ తో వరుసగా మూడు సినిమాల ద్వారా తన మార్క్ చూపించారు రెహమాన్. త్వరలోనే మరిన్ని సినిమాలకు సంగీతాన్ని అందించనున్నారు. టాలీవుడ్ స్టార్ హీరో రామ్ చరణ్, బుచ్చి బాబు ప్రాజెక్ట్ కు ఆయనే మ్యూజిక్ డైరెక్టర్ గా వ్యవహరిస్తున్నారు. మరి కొత్త సినిమాలతో రెహమాన్.. ఎలా అలరిస్తారో వేచి చూడాలి.

# కొత్త హెడ్‌కోచ్‌గా ఆర్సీబీ మాజీ బ్యాటర్..! పంజాబ్ తలరాత మారేనా?



ఇప్పటివరకూ ఐపీఎల్‌లో టైటిల్ గెలవని జట్లలో పంజాబ్ కింగ్స్ ఒకటి. ఈ జట్టుకు పలువురు కెప్టెన్లు మారినా.. తలరాత మాత్రం మారడం లేదు. దీంతో కొత్త కోచ్‌గా మాజీ ఆర్సీబీ బ్యాటర్‌ను తీసుకోవాలని ఆ జట్టు యోచిస్తోందట. మాజీ టీమ్‌ఇండియా ఆటగాడు వసీం జాఫర్ ఆ జట్టు హెడ్ కోచ్‌గా నియమితులయ్యే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. జట్టుతో ట్రెవర్ బేలిస్ రెండేళ్ల కాంట్రాక్ట్ ముగియనుంది. ఈ నేపథ్యంలో కొత్త కోచ్ కోసం ఆ జట్టు వేట మొదలుపెట్టింది. ఇక జాఫర్ హెడ్‌కోచ్‌గా నియమితులైతే.. ఆ టీమ్‌తో కలిసి పనిచేయడం అతడికిది మూడోసారి అవుతుంది. గతంలో 2019–21 మధ్య బ్యాటింగ్ కోచ్‌గా వ్యవహరించాడు. ఇక ఐపీఎల్‌లో గత కొన్ని సీజన్లుగా పంజాబ్ కింగ్స్ ప్రదర్శన పేలవంగా ఉంటోంది. 2014 తర్వాత ఒక్కసారి కూడా ఆ జట్టు ప్లేఆఫ్స్ చేరలేదు. గత సీజన్‌లో 9వ స్థానంతో సరిపెట్టుకుంది. అయితే.. ఈడెన్ గార్డెన్స్‌లో కోల్‌కతాను ఓడించి 262 పరుగుల అత్యధిక స్కోరును ఛేదించిన జట్టుగా మాత్రం రికార్డు సృష్టించింది. ఇక కేకేఆర్ రెండు ట్రోఫీలు నెగ్గడం వెనక బేలిస్ వ్యూహాలు కూడా ఉన్నాయి. అయితే.. అతడి మార్గదర్శకత్వంలో పంజాబ్ ఆశించిన మేర ఫలితాలు సాధించలేక పోయింది. జాఫర్ కొత్త కోచ్‌గా నియమితులైతే.. జట్టులో మార్పులు తీసుకువస్తాడని యాజమాన్యం భావిస్తోంది. మరోవైపు ఐపీఎల్ 2025 మెగా వేలానికి ముందు బీసీసీఐ పది జట్ల ప్రతినిధులతో ఈ నెల 31న భేటీ కానుంది. ఎంత మంది ఆటగాళ్లను అట్టిపెట్టుకుంటారు, ఎంత మందిని వదిలేస్తారు తదితర విషయాలపై చర్చించనుంది.

# ద్రవిడ్ సర్‌ప్రైజ్ వాయిస్ మెసేజ్.. భావోద్వేగానికి గురైన గంభీర్



భారత క్రికెట్ చరిత్రలో ఒక కొత్త అధ్యాయం మొదలు కాబోతోంది. నూతన హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ శిక్షణలో టీమ్ ఇండియా తొలి సిరీస్ ఆడేందుకు సిద్ధమవుతోంది. ఈ మ్యాచ్‌కు ముందు గంభీర్‌కు ప్రత్యేక వ్యక్తి నుంచి సర్‌ప్రైజ్ మెసేజ్ వచ్చింది. అతడు మరెవరో కాదు.. మాజీ కోచ్ రాహుల్ ద్రవిడ్ కోచ్ పదవికి అతడిని సాదరంగా స్వాగతించిన ద్రవిడ్.. తన అనుభవాలను పంచుకున్నాడు. ఈ వాయిస్ మెసేజ్ విని గంభీర్ భావోద్వేగానికి గురయ్యాడు. ఈ వీడియోను బీసీసీఐ ) సామాజిక మాధ్యమాల్లో పంచుకుంది. "హలో గౌతమ్.. భారత్ క్రికెట్ (%ఘుఎ ×అఃఋ%) కోచ్‌గా ప్రపంచంలోనే అత్యంత ఉత్సాహవంతమైన ఉద్యోగంలోకి నిన్ను స్వాగతిస్తున్నా. టీమ్ ఇండియాతో నా సమయం ముగిసి మూడు వారాలవుతోంది. నేను కన్న కలలకు మించి ఎంతో గొప్పగా బార్బడోస్‌లో (ప్రపంచకప్ విజయాన్ని ఉద్దేశిస్తూ) నా పదవీకాలాన్ని ముగించా. ఆ తర్వాత ముంబయిలో జరిగిన ఆ సాయంత్రాన్ని (ఘన స్వాగత కార్యక్రమం) ఎన్నటికీ మర్చిపోలేను. అన్నింటికంటే ఎక్కువగా.. జట్టుతో నా స్నేహాలను, జ్ఞాపకాలను ఎప్పటికీ పదిలంగా ఉంచుకుంటా. ఇప్పుడు కొత్త కోచ్‌గా నువ్వు బాధ్యతలు చేపట్టావు. నువ్వు కూడా ఇలాంటి అద్భుత సమయాన్ని ఆస్వాదించాలని కోరుకుంటున్నా" అని ద్రవిడ్ ఆకాంక్షించాడు. "ప్రతి గ్రూప్‌లోనూ పూర్తిగా ఫిట్‌గా ఉండే ఆటగాళ్లు నీకు అందుబాటులో ఉంటారని ఆశిస్తున్నా. దీంతోపాటు అదృష్టం ఎల్లప్పుడూ నీవైపే ఉండాలని కోరుకుంటున్నా. తోటి ఆటగాడిగా మైదానంలో నువ్వు ఎంత ఉత్తమ ప్రదర్శన ఇచ్చావో చూశా. బ్యాటింగ్ భాగస్వామిగా, సహచర ఫీల్డర్‌గా.. ఓటమిని అంగీకరించని నీ దృఢత్వాన్ని చూశా. ఐపీఎల్ సీజన్లలో నీ కోచింగ్‌తో.. గెలవాలనే నీ కసిని, యువ ఆటగాళ్లతో కలిసి పని చేసే విధానాన్ని, మైదానంలో నీ జట్టు నుంచి ఉత్తమ ప్రదర్శనను బయటకు తీసే సామర్థ్యాన్ని గుర్తించా. భారత క్రికెట్‌పై నీ అంకితభావం నాకు తెలుసు. కోచ్‌గా వీటన్నింటిని నువ్వు అత్యుత్తమంగా ప్రదర్శించాలని ఆకాంక్షిస్తున్నా. మనపై అంచనాలు ఎలా ఉంటాయో నీకు తెలుసు. క్లిష్ట పరిస్థితుల్లో ఉన్నా సరే నువ్వు ఒంటరివాడివి కాదు. ఆటగాళ్లు, సపోర్ట్ సిబ్బంది, మేనేజ్‌మెంట్ నుంచి ఎల్లప్పుడూ నీకు మద్దతు అందుతుంది" అని ద్రవిడ్ తెలిపాడు. 'ఇది నీకు కష్టమైనా సరే.. అప్పుడప్పుడు చిరునవ్వుతో కన్పించు' అంటూ తన మెసేజ్‌ను ముగించాడు. ద్రవిడ్ సందేశం విని గంభీర్ ఒకింత భావోద్వేగానికి గురయ్యాడు. దీనికి ఎలా స్పందించాలో తెలియడం లేదంటూ ఉద్వేగానికి లోనయ్యాడు. జట్టు కోసం ఏదైనా చేసే వ్యక్తి ద్రవిడ్ అని.. అతడి నుంచి తనతో పాటు భవిష్యత్తు తరాలు ఎంతో నేర్చుకోవచ్చని అన్నాడు. తనపై ఉంచిన పెద్ద బాధ్యతను నిజాయతీగా, పారదర్శకంగా నిర్వర్తిస్తానని, ద్రవిడ్ గర్వపడేలా పదవిని చేపడతానని తెలిపాడు.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY CHALLA SRIKANTH, PRINTED AT SRINIVASA PRINTERS D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA WEST,(U) VILLAGE, BAPATLA - 522101, GUNTUR DISTRICT, ANDHRA PRADESH, PUBLISHED AT D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA -522101 GUNTUR DISTRICT, ANDHRA PRADESH, EDITOR : CHALLA SRIKANTH, RNI : APBIL / 2023 / 86665, CELL: 6281086394 , emil srikanth9550389070@gmail.com